ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. HVJ 37

★★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

123470

సంపుటి 16 సంచిక 278 | విజయవాడ ఏప్రిల్ 13, 1976 మంగళవారం | 6 పేజీలు 25 పైసలు

"ఆంధ్రజ్యోతి" చందా రేట్లు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
1 నెలకు	7-70	8-40
3 ,,	23-10	25-25
6 ,,	46-20	50-50
1 సం॥కు	92-40	101-00

విడి ప్రతి : 25 పై॥ ఆదివారం : 30 పై॥

ఆహ్వానము

తేదీ 14-4-76 బుధవారం సాయంత్రం 4-30 గం॥లకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ జలగం వెంగళరావుగారు రావలి విచ్చేయు సందర్భమున గొప్ప ఊరేగింపు, బహిరంగ సభ జరుగును. శాసన సభ స్పీకరు శ్రీ రేబాల దశరథరామి రెడ్డిగారు అధ్యక్షత వహించెదరు. వేలాదిగా ప్రజలు పాల్గొన ప్రార్థన.

ఇట్లు,
కలికి యానాదిరెడ్డి.
ఆహ్వాన సంఘాధ్యక్షులు.

గ్రామాభ్యుదయంపట్ల ప్రజలలో చైతన్య ప్రదీప్తికి ఉద్యమం

అపూర్వంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని పాదయాత్ర

నూతన ఆర్థిక కార్యక్రమం అమలులో తొడ్పాటు

రైతులకు అగ్రికల్చర్ కాంగ్రెసు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలుపర్చడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా దేశంలోని రైతులకు అఖిల భారత స్థాయిలో జరిగిన వ్యవసాయ సంబంధమైన మహాసభ విజ్ఞప్తిచేసింది.

ఈ మహాసభ జరగడం ఇదే మొదటిసారి.

వ్యవసాయ వ్యవహారాలలో నేషనల్ యూనియన్‌ను ప్రారంభించాలని కూడా ఈ మహాసభ తీర్మానించింది.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ మహాసభల ముగింపు సందర్భంగా ఉపన్యసిస్తూ ఎలాంటి పరిస్థితులలోను ఆహార ధాన్యాల ధరలు ప్రొక్యూర్‌మెంట్ ధర స్థాయికంటే పడిపోకుండా ప్రభుత్వం చూడగలదని హామీ ఇచ్చారు

ఈ మహాసభలకు వెయ్యిమందికిపైగా ప్రతినిధులు హాజరైనారు

ప్రొక్యూర్‌మెంట్ ధరకంటె తక్కువగా పడిపోతే రైతులు ఎంతఅమ్ముకోవాలిసే అంతా కొనడానికి ప్రభుత్వం ముందుకు రాగలదని కాను రైతులకు వాగ్దానం చేసినట్టు కూడా శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నారు

మేధావుల వలస నిరోధానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— ఉద్యోగులు వలస పోకుండా నివారించడానికి కేంద్ర ప్రభుత్వం పెక్కు చర్యలు గైకొన్నది.

ప్రతి నెల సాంకేతిక రంగాలలో నిపుణులకు సంబంధించిన బులిటెన్‌ను ప్రచురించడం, సుమారు మూడు వేల కాపీలను వివిధ సంస్థలకు పంపిణీ చేయడం, కంపెనీలు ప్రకటించే ఉద్యోగాలకు అర్హతలను బట్టి అభ్యర్థులను పారిశ్రామిక, వైజ్ఞానిక పరిశోధనా మండలి పిపారసు చేయడం, సంస్థలలో వచ్చే ఖాళీలకు సంబంధించిన ప్రకటనలను పరిశీలించి అర్హులైనవారిని పిపారసు చేయడం కేంద్రం గైకొనే చర్యలలో కొన్ని

ఇవిగాక యూనివర్సిటీలు, తదితర సంస్థలలో వివిధ ప్రయివేట్ సంస్థల పెట్టుబడి క్రింద జరిగే పరిశోధనా కార్యక్రమాలలో ఉద్యోగావకాశాలుంటాయి సైంటిస్ట్ పూల్ పథకంనుంచి ప్రజ్ఞావంతులైన సాంకేతిక నిపుణులు శాస్త్రవేత్తలకు తాత్కాలిక ఉద్యోగాలు కూడా ఇస్తారు.

ముద్రాసుకు కృష్ణా జలాల సప్లయి సమస్యపై చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— కృష్ణానదీ జలాలను మద్రాసు నగరానికి మళ్ళించడానికి సంబంధించిన పథకం గురించి చర్చించి, తుది రూపం ఇచ్చే నిమిత్తం ఈ నెల 14 వ తేదీన ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరుకావలసిందిగా కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులకు, తమిళనాడు గవర్నరుకు టెలిగ్రాంలు పంపారు.

మద్రాసుకు కృష్ణా జలాలు సరఫరా చేయించగలనని ఇటీవల ప్రధాని శ్రీమతి గాంధి మద్రాసులో జరిగిన ఉభయ కాంగ్రెస్‌ల విలీనీకరణ సభలో హామీ ఇచ్చారు.

నాయకుల ఛలోక్తులు

హైదరాబాద్, ఏప్రిల్ 12— రాష్ట్ర హరిజన మహాసభల ప్రారంభోత్సవం సందర్భంగా నిన్న ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులు సంభవించగా దానిపై ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య, కేంద్ర ఉపమంత్రి శ్రీ వెంకటస్వామి ఛలోక్తులు విసిరారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యను సాంస్కృతిక ఉత్సవాలకు ప్రారంభోత్సవం చెయ్యవలసిందిగా కోరుతూ "ఉరుములు, మెరుపులు అగుతాయి" అని చమత్కరించారు. మహాసభకు హాజరైన వేలాది ప్రజలనుద్దేశించి వర్షం వస్తుందనే ఆందోళన అనవసరమని అన్నారు.

కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య మేఘావృతమైన ఆకాశాన్ని చూపిస్తూ ఇందరం ఇక్కడ వుండగా, మీరంతా ఇక్కడ సమావేశంకాగా వర్షం వస్తుందా? అని చమత్కరించారు.

నేటి హరిజన మహాసభలు తనకెంతో సంతోషాన్ని కలుగజేశాయని, ఈ మహాసభ నేత్రపర్వంగా వున్నదని, మరే రాష్ట్రం ఇటువంటి మహాసభ జరపలేదని అన్నారు.

సభారంభ సమయంలో ఉరుములు, మెరుపులు సంభవించి నాయకుల ఉపన్యాసాలు ముగిసేవరకు వర్షం పడలేదు. ఆ తరువాత సాంస్కృతిక ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి.

ఆ తరువాత వర్షంగా చినుకులు పడడంపై కేంద్ర ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి మాట్లాడుతూ "భగవంతుడుకూడా ఈ మహాసభ దృశ్యం చూసి ఆనందంతో చిరుచినుకులు చిందిస్తున్నాడు" అని అన్నారు.

బీహార్‌లో ముఖ్యమంత్రి డాక్టర్ మిశ్రా పాదయాత్ర

పాట్నా, ఏప్రిల్ 12—బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథ మిశ్రా అధికారంలోకి వచ్చి నిన్నటితో రెండవ సంవత్సరం. ఈ సందర్భంగా ఆయన ప్రజా సంక్షేమానికి పునరంకితమవుతూ ఆయన పాద యాత్ర ప్రారంభించారు.

రాష్ట్రం సర్వతోముఖ ప్రగతికి సమైక్యంగా, క్రమశిక్షణతో అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ మిశ్రా 11 రోజులపాటు పాద యాత్ర గ్రామీణ ప్రాంతాలలో కొనసాగిస్తారు.

ఏడాదిలోగా భూసంస్కరణల అమలుకు శ్రీ అహమ్మద్ విజ్ఞప్తి

బెంగుళూరు, ఏప్రిల్ 12—భూసంస్కరణలను, ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరచడంలో సాధించిన అభివృద్ధిని మదింపు చేయడానికి కనీసం వారానికి ఒకసారి గ్రామాలను సందర్శించవలసిందిగా లెజిస్లేటర్లను, భూదాన కార్యకర్తలను నేడు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ఉద్బోధించారు

ఇక్కడికి సమీపాన సుంకదకట్టె గ్రామంలో భూదానోద్యమం రజతోత్సవాలను ప్రారంభిస్తూ, భూదానోద్యమ లక్ష్యమైన పేదలకు భూమి పంపిణీని దేశవ్యాప్తంగా సాధించడానికి అహింసాయుత విప్లవం అవసరమని శ్రీ అహమ్మద్ అభిభాషించారు

ఆశించిన మార్పును శీఘ్రం శాసనం ఒక్కటే సాధించజాలదని ఆయన అన్నారు ఆయన అయిదుగురు వ్యవసాయ కార్మికులకు పంచిపెట్టిన భూదాన పత్రములకు సంబంధించిన పట్టాలను బహూకరించారు

సిపిఎ ఆయన పాదయాత్ర బాధ్యతలను స్వీకరించారు ఆయన కర్ణాటక గవర్నర్ శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ తదితరులు వెంటరాగా దాదాపు రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్ళారు

ఈ పాదయాత్ర సందర్భంలో శ్రీఆత్మానందస్వామి అనే ఒక భూస్వామి ఎడెకరాల భూమిని విరాళంగా ప్రకటించారు ఈ యాత్రలో లభించిన భూమి విరాళాలలో ఇదే మొదటిది

భూదాన కార్యకర్తలు ఈ వారంలోపల బెంగుళూరు ఉత్తర తాలూకాలోని పెక్కు గ్రామాలలో పర్యటన జరుపుతారు వారు భూదానోద్యమాన్ని, ఇంపై అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని గ్రామప్రజలకు వివరిస్తారు.

ఒక ఏడాది లోపల భూసంస్కరణల అమలు

ఒక ఏడాది లోపల భూసంస్కరణల అమలును పూర్తి చేయాలని రాష్ట్రపతి శ్రీ అహమ్మద్ జాతికి విజ్ఞప్తి చేశారు.

ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి తాలిపడకన వెళ్ళి ప్రజల పరిస్థితులను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించడం పాదయాత్ర ఉద్దేశమని ఆయన వివరించారు.

"నేను ప్రజా సేవకుణ్ణి అని నిరూపించడానికే ఇక్కడికి వచ్చాను" అని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ఉద్ఘాటించారు.

శ్రీ అహమ్మద్ సుంకదకట్టె గ్రామం నుంచి బైదార్‌హళ్ళి గ్రామం వరకు రెండు కిలోమీటర్లు పైగా దూరం స్వయంగా పాద యాత్ర జరిపారు. ఆయన మరొక బహిరంగ సభలో కూడా ప్రసంగించారు. ఈ దారిలో వున్న సుంకదకట్టె, బైదరహళ్ళి, హెరోహళ్ళి గ్రామాలను రంగురంగుల స్వాగత తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. వివిధ జీవిత రంగాలకు చెందిన వందలాది ప్రజలు పాద యాత్రలో పాల్గొన్నారు. ప్రెసిడెంట్ బృందం ప్రయాణం చేసిన కారుకూడా ఉరేగింపు చెనుకభాగంలో నడిచాయి.

సుంకదకట్టె, బైదరహళ్ళి గ్రామాలలో జరిగిన రెండు బహిరంగసభలలో రాష్ట్రపతి శ్రీ అహమ్మద్ ప్రసంగిస్తూ మహాత్మా గాంధి నాయకత్వాన జరిగిన స్వాతంత్ర్య సమరాన్ని గురించి ప్రస్తావించారు మన జాతిపిత ఇతర స్వాతంత్ర్యాల కంటె ఆర్థిక స్వాతంత్ర్యమే ఉన్నతమైనదని నిరంతరం ప్రబోధిస్తూ వుండేవారని ఆయన చెప్పారు ఆయన ఆర్థిక స్వాతంత్ర్య లక్ష్యసాధనకు పరదాస్యం నుంచి దేశానికి విముక్తి కలిగించారని రాష్ట్రపతి తెలిపారు

తరాన్‌లోని కొన్ని భాగాలను ఉదహరిస్తూ, అన్యోన్య సహకారంతో మెలగిన వారికే దైవ సహాయం లభిస్తుందని రాష్ట్రపతి పేర్కొన్నారు భూసంస్కరణల అమలులో ఇదే దృక్పథంతో ప్రజలందరు పూర్తిగా నిమగ్నులు కావాలని ఆయన ఉద్బోధించారు

బ్రిటిష్‌వారు కూడా భూసంస్కరణలు ప్రవేశపెట్టారని, అయితే, ప్రజాసహకారం లోపించడంవల్ల వారు కృతకృత్యులు కాలేకపోయారని, ఇట్టి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజా సహకారం అవసరమవడానికి ఇదే నిదర్శనమని రాష్ట్రపతి పేర్కొన్నారు

భూసంస్కరణలను, ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు పరచడంలో ప్రభుత్వంతో సహకరించాలని గ్రామ స్థాయి కార్యకర్తలను ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామ సభలు, సంఘాలలో ఎవరికి ఎంత మిగులు భూమి వున్నదో, భూమిలేని కార్మికులు ఎవరో తెల్పుతూ జాబితాలను తయారుచేసి ముఖ్యమంత్రికి అందజేస్తే వాటిపై చర్య తీసికొనగలరని రాష్ట్రపతి ఉద్బోధించారు ఈ కృషిని దీక్షతో, ఆత్మవిశ్వాసంతో నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎడ్లు, ఎద్దులు, విత్తనాలు కొనుక్కొనడానికి పెట్టుబడి పెట్టడం ద్వారా గ్రామీణ ప్రజలకు రోడ్డేదేమిత్రం జాతీయం చేసిన బ్యాంకులు కూడా ముందుకు రాగలవని ఆయన ప్రకటించారు.

"దున్నేవానిదే భూమి" అని చరిత్ర మనకు బోధిస్తున్నదని రాష్ట్రపతి అభిభాషించారు.

ప్రారంభంలో భూదానయజ్ఞ రజత జయంతి సమితి కేంద్ర సంఘం రజ్వీవర్ మిస్ నిర్మలా దేశపాండే స్వాగతోపన్యాసమిస్తూ, రాష్ట్రపతి "పాదయాత్ర" చరిత్రాత్మకమైన సంఘటన అని అభివర్ణించారు.

శ్రీ జట్టి పాదయాత్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—ఉప రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి గ్రామాభ్యుదయంపట్ల ప్రజలలో చైతన్యాన్ని కలిగించవలసిన అవసరాన్ని నేడు వివరించారు.

భూదానోద్యమం రజతోత్సవం సందర్భంలో రాజఘాట్ నుంచి సుహర్వాపు గ్రామం వరకు పాదయాత్రకు ప్రారంభోత్సవంచేస్తూ, ఆత్యయిక పరిస్థితి విధింపు, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రధానోద్దేశం మహాత్మా గాంధి, నెహ్రూలు సాంఘిక, ఆర్థిక పారతంత్ర్యం నుంచి దేశాన్ని విముక్తి కావించి, పటిష్ఠమైనదిగా, సౌభాగ్యవంతమైనదిగా రూపొందించడానికి దన్నరలలను ఆచరణలో పెట్టడమేనని శ్రీ జట్టి అభివర్ణించారు.

టాక్సీ, రైలు ఢీకొనగా ఇద్దరి మృతి: దుగ్గిరాల సమీపంలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 12— ఇక్కడకు సుమారు 20 కిలోమీటర్ల దూరాన గుంటూరు జిల్లా దుగ్గిరాల రైలు స్టేషన్ సమీపాన హౌరా నుంచి మద్రాసు వెళ్ళే జనతా ఎక్స్‌ప్రెస్ నేటి ఉదయం టాక్సీని ఢీకొనగా ఇద్దరు వ్యక్తులు మరణించారు.

కావలా లేని గేటు వద్ద ఈ దుర్ఘటన జరిగింది.

టాక్సీలో డ్రయివరు, క్లీనరు మాత్రమే వున్నారు. వారే చనిపోయారు. వెళ్ళి బృందాన్ని సమీప గ్రామంలో దించి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్టు తెలుస్తున్నది.

వీరిలో క్లీనరు అక్కడికక్కడే మరణించగా, డ్రయివరు విజయవాడ రైల్వే ఆస్పత్రిలో మృతి చెందారు.

డ్రయివరు పేరు సయ్యద్‌హుస్సేన్‌అలీ. వయస్సు 27 సంవత్సరాలు.

టాక్సీ బాగా దెబ్బతిన్నది. గేటువద్దనుంచి సుమారు అర కిలోమీటరు దూరానికి రైలు ఆ కారును నెట్టుకువెళ్ళింది.

విజయవాడ రైల్వే ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టరు బి. ఎన్. సిన్హా, డివిజనల్ రైల్వే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. ఎన్. రామస్వామి ప్రమాదస్థలికి వెళ్ళారు.

మృతుల కుటుంబాలకు అయిదు వందల రూపాయల పంపున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్టు విజయవాడ డివిజనల్ రైల్వే సూపరింటెండెంటు శ్రీ ఎం. ఎ. చెరియన్ ప్రకటించారు.

లోకం తీరు

"మీరు ఎవరైనా, ఇల్లు అద్దెకు ఇవ్వడానికి మారు అభ్యంతరం లేదండి. అభ్యంతరల్లా ఇద్దరిని మించి పిల్లలు వుండకూడదు, అంతే!"

ప్రధానిని చలింపజేసిన పాదయాత్ర

రాయ్‌బరేలి, ఏప్రిల్ 12 — 'ఇందియాలో ప్రధాని నేడు ప్రప్రథమంగా పాద యాత్ర జరిపారు గ్రామస్థులను వారి భూకమతాలను గురించి, సంతానాన్ని గురించి, పిల్లల విద్య గురించి ప్రధాని శ్రీమతి గాంధి నేరుగా ప్రశ్నలు అడిగి సమాధానాన్ని తెలుసుకున్నారు ప్రధాని స్వయంగా ప్రజల నుంచి సమాధానాన్ని సేకరించడం అపూర్వమైన విషయం ఇది ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమంలోని ఎమర్జెన్సీ ప్రాముఖ్యమైనది.

శ్రీమతి గాంధి ప్రజల సమస్యలను పరిశోధించారు వారు ప్రధాని వేసిన ప్రశ్నలలో కొన్నింటికి బదులు చెప్పేగంలో మరి కొన్నింటికి దుఃఖాశ్రువులతో సమాధానాలు చెప్పారు. త్రిలలో కొందరు పూజ్యభావంతో ప్రధాని పాదాలను స్పృశించారు మరికొందరు దినపడులలో ఆమెకరణ్యాన్ని కోరుతూ పాదాలను తాకారు

ప్రధాని దుఃఖమయమైన దృశ్యాలను చలించి తీవ్ర వ్యాకులిత చిత్తులైనారు గుడిసె దుస్థితిలో వున్నారు అని ఆమె బరువుగా అన్నారు.

సోషలిజం సాధన కృషిలో పాదయాత్రల ప్రాముఖ్యం

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బారువా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— దేశంలో భూదానోద్యమం రజతోత్సవాల సందర్భంగా నేడు పాదయాత్రలు ప్రారంభమవుతాయని, ఈ పాదయాత్రలుగ్రామీణం లక్ష్యసాధనకై ప్రజాస్వామ్య పంథాలో చేసే కృషిలో ప్రధానమైనదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బారువా ఉద్ఘాటించారు.

ఆయన నిస్వార్థంగా అరిండియా రేడియో "స్పాట్‌లైట్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ అలా అన్నారు.

ప్రధానమంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలకు తెలియజెప్పడానికి, ముఖ్యంగా వారి సమస్యలను తెలుసుకొనడానికి పాదయాత్రం కంటె ఉత్తమమైన మార్గం మరొకటి లేదని ఉద్ఘాటించారు.

ప్రధాన మంత్రి, ఇతర కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు ఆర్థిక కార్యక్రమాన్ని ప్రచారం చేయడమేగాక, దారిద్ర్యనిర్మూలన అవశ్యకతను గ్రామీణులు హృదయపూర్వకంగా అర్థంచేసికొనడానికి దీపపుటుందని శ్రీబారువా అన్నారు.

"గ్రామీణ ప్రాంతాలు అప్పుడే ప్రజా చిర మైనాయి" అని ఆయన ఉద్ఘాటించారు.

పాదయాత్రలు అన్నవి సూరపమైనవి కావని ముఖ్యంగా కాంగ్రెసు వారికి కావని "ప్రజలలో విశ్వాసానికి, ప్రజలనుంచి అవగాహనకు పాద యాత్రలన్నవి బాలకాలం నుంచి వస్తున్న సంప్రదాయమే"నని ఆయన వక్కాణించారు.

ప్రజలను స్వయంగా కలుసుకొని, వారిలో ఒకరై పోవాలని ప్రధాన మంత్రి కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నారని కూడా శ్రీ బారువా పేర్కొన్నారు.

"ప్రజను నాయకులు ఆజ్ఞాపించడం అన్నది మన సంప్రదాయం కాదు. నాయకులు ఆజ్ఞాపించరు, కార్యాచరణలో ప్రజలను కలుపుకొంటారు. జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలకు పాత్ర కల్పిస్తారు" అని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలో మన జాతీయ జీవితంలో మౌలికమైన, స్వభావ స్వభావాలలో మార్పులు తీసుకొని రాగల విధానాన్ని ప్రవేశపెట్టారని, సమానత్వం అన్న భావనకు నూతన నూర్పిని, అర్థాన్ని కల్పించే సాధనకు పరిస్థితులను కల్పించగలదని ఆయన వివరించారు.

శతజిప్పరు చైనా సమర్థన

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 12— శతజిప్పరష్యాం స్నేహ ఒప్పందాన్ని రద్దుచేయడం ద్వారా శతజిప్పు విద్యుత్తరంగాలను బాగుచేయడంటూ రిష్యా ఆరోపించింది. ఈ సమస్యపై చైనా శతజిప్పును సమర్థించింది.

ప్రజల సమస్యలను అవగాహన చేసికొన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి

రాయబరేలి, ఏప్రిల్ 12— ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమంవంటి జాతీయ విధానాల అమలుపట్ల ప్రజలలో చైతన్యాన్ని ఉద్దీపింపచేయడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు తన సొంత పార్లమెంటరీ నియోజక వర్గంలోని శివఘర్ ప్రాంతంలో పారిశ్రామికమైన పాదయాత్ర జరిపారు

మహాభారతీయ నాయకులైన మహాత్మా గాంధి, ఆచార్య వినోబా భావే అనుసరించిన బాటలో ప్రధాని శ్రీమతి గాంధి ఉద్బోధనపు ఉంపు పెంపొందిస్తు, ఎడమటి గాలుల పల్లెలచేదుమ్మ ముద్దలను సయితం లక్ష్యపెట్టకుండా హోయాట గ్రామంవద్ద దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ఎల్లెసీపలో కాలినడకన ప్రయాణం చేశారు.

నియోజకవర్గాల పునర్విభజన జరిగి వచ్చినపుడు శివఘర్ ప్రాంతం రాయ్‌బరేలి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఒక భాగంగా రూపొందింది శ్రీమతి గాంధి తన పాదయాత్రకు ఈ ప్రాంతాన్ని ఎన్నుకొన్నారు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, కాంగ్రెసు లెజిస్లేటర్లు ఈ ఉద్యమంలో పాల్గొంటారు.

హలూర్ గ్రామ ప్రజల స్థితిగతులను స్వయంగా మూడీ తెలుసుకొనడానికై ప్రధాన మంత్రి హరిజనుల పూరిళ్ళలోకి, సంపన్నులు నివసించిన ఇటుకరాతి గోడలతో నిర్మితమైన ఇళ్ళలోకి సంకోచంలేకుండా వెళ్ళారు.

ఆడంబరంలేని అమాయకులైన గ్రామీణుల జీవితాలలో ఇదొక మహత్తరమైన సంఘటన. వారి సంతోషం మిన్నులలో తాండవించింది

ప్రధాన మంత్రి హలూర్ గ్రామానికి ఇక కొలది గంటలలో వస్తారనగా చుట్టుప్రక్కల నుంచి వేలాదిమంది ప్రజలు శంఖనాదాలు, మేళ తాళాలతో స్వాగతం చెప్పడానికి వచ్చారు కొందరు ఆనందాతిరేకంతో నృత్యం చేశారు. మరికొందరు నినాదాలు చేశారు.

ప్రధాని శ్రీమతి గాంధి వర్లాం గు దూరంలో వున్న గ్రామానికి నడిచి వెళ్ళారు ఆ గ్రామంలో సుమారు రెండు వెలమంది నాల్గు వందల గృహాలలో నివసిస్తున్నారు

ప్రధాన మంత్రితోపాటు ముఖ్యమంత్రి శ్రీ రెవారీ, కార్మికమంత్రి శ్రీమతి రాజేంద్ర కుమారి బాజ్‌పాయ్, లఘు పరిశ్రమల మంత్రి శ్రీమతి మొహీనా కిద్వాయ్ వెంట వున్నారు

గ్రామీణులు తమ ఊరిలో గల సందులు గొందులలో 20 అర్థీలను అమర్చారు.

ఇరవై అర్థీ 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలోని అంశాలను ప్రతిబింబించే విధంగా అమర్చారు. ప్రతి గేటు వద్ద ఒక్కొక్క మహిళ హారతి ఇచ్చి ప్రధానికి స్వాగతం చెప్పారు.

ప్రధాన మంత్రి గ్రామీణులను అడిగిన ప్రశ్నలలో కొన్ని :

ప్రధాని : ఎలా వున్నావు?

మహిళ : చాలా బాధలలో వున్నాను.

మరొక స్త్రీతో : "పిల్లలైనా కష్టాలు పున్నాయా?

స్త్రీ : నా భూమిని స్వాధీనంచేసుకొన్నారు. 20 సూత్రాల పథకం క్రింద కేటాయించిన భూమిని లెప్‌పాల్ ఇవ్వలేదు.

ప్రధాని : (అధికారితో) ఆమె పిర్యాదును వ్రాసుకోండి.

ప్రధాని ఒక బాలునితో : ఎర్కటైనా చదువుకొంటున్నావా?

బాలుడు : అ.... ఒక బళ్ళో ఎనిమిదో క్లాసు చదువుతున్నాను.

ప్రధాని ఒక మహిళతో : నీ కెంతమంది పిల్లలు?

స్త్రీ : ఒక అబ్బాయి. వాడికి ఇద్దరు పిల్లలు.

మరొక స్త్రీతో : నువ్వేమి చేస్తూ వుంటావు?

స్త్రీ : ఒక బాలికల పాఠశాలలో టీచర్‌ను.

ప్రధాని బాల బాలికలకు వేర్వేరుగా స్కూల్స్ వున్నాయా?

స్త్రీ : వున్నాయి ప్రాథమిక తరగతులకు మాత్రం.

అధికార లెక్కలనుబట్టి ఆర్థిక కార్యక్రమంక్రింద హలూర్ గ్రామంలో 72 బీగాల భూమి ఎంచిపెట్టారు. భూమి లభించినవారిలో 43 హరిజన కుటుంబాలు కూడా వున్నాయి.

పెదనందిపాడులో విజయవాడ స్మగ్లరు అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 12—విదేశీ మారక ద్రవ్యం నిల్వ, స్మగ్లింగ్ నివారణ (కాఫా-ఫాస) చట్టం కింద కడచిన అర్డోబరు నుంచి అరెస్టు కాకుండా తప్పించుకు తిరుగుతున్న విజయవాడకు చెందిన వ్యక్తిని హఠాత్తుగా మెన్న అరెస్టు చేశారు.

'కాఫా—ఫాస' చట్టం నియమ నిబంధనలను ఉల్లంఘించి కడచిన సంవత్సరంపర్యంతరగా పరారీలో వున్న విజయవాడకు చెందిన వి. వెంకటేశ్వర పభప్రసాదరావు అనే వ్యక్తిని పదవ తేదీనుంచి [illegible] ఉపరైన గుంటూరు జిల్లా పెదనందిపాడులో మందులు, దుస్తులు అమ్మే ఒక షాపులో హఠాత్తుగా దాడి చేసి అరెస్టు చేసినట్టు సెంట్రల్ ఎక్సయిజ్ బంగారం నిరోధక, కస్టమ్స్‌శాఖ సూపరింటెండెంటు శ్రీ వి. ఎస్. చౌదరి నేడు తెలియచేశారు.

రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపడానికి ఈ వ్యక్తిని వెంటనే విజయవాడ పోలీసులకు స్వాధీనం చేశారని ఆయన తెలిపారు.

దారి మళ్ళించిన ఫిలిప్పయిన్ జెట్

కలకత్తా, ఏప్రిల్ 12— ముగ్గురు హైజాకర్లతో సహా మొత్తం 15 మందితో ఫిలిప్పయిన్స్ ఎయిర్ లైన్స్‌కు చెందిన డిసి—8 జెట్ విమానం కరాచీ వస్తున్నది. విమానం దిగడానికి సౌకర్యాలు కల్పించడం జాలుమని పాక్ ప్రభుత్వం అనుమతి నిరాకరించినా కూడా ఆ విమానం వస్తున్నది.

విమానాన్ని కరాచీలో దించడంకంటె మార్గం లేదని విమానాన్ని దారి తప్పించిన ముగ్గురు వట్టువదుతున్నట్టు విమానం కెప్టెన్ తెలియజేశారు.

హరిజనుల ఆర్థికస్థితి మెరుగైతేనే అస్పృశ్యతా నిర్మూలన: శ్రీమతి మరగతం చంద్రశేఖర్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12— "హరిజనుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలి. వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టు సహాయపడాలి. అప్పుడు మాత్రమే అస్పృశ్యతను నిర్మూలించడం సాధ్యం కాగల"నని అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరగతం చంద్రశేఖరం అభిప్రాయపడినారు.

ఇక్కడ జరుగుతున్న హరిజన మహాసభల సందర్భంగా ఒకసదస్సులో ఆమెవీడ్కోలు ప్రసంగం చేస్తూ ఉద్యోగాలు సంపాదించడం ద్వారా లేదా స్వయం ఉపాధి పథకాల ద్వారా హరిజనులు స్వతంత్రులు కావడం అవసరమని అన్నారు.

శ్రీమతి చంద్రశేఖరం తన ప్రసంగం కొనసాగిస్తూ స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత హరిజనుల స్థితిగతులను మెరుగు పర్చడానికి చాలా కృషి జరిగిందని, అయినా జరుగవలసినది. ఇంకా చాలా కలదని చెప్పారు. ప్రభుత్వ సంస్థలు, హరిజన సంక్షేమం కోసం కేటాయించిన మొత్తాలను మాత్రమేకాక, సాధారణ నిధుల నుంచి కూడా ఇందుకు ఖర్చుచేయాలని, ఇది జరిగితే చప్పు. అందరు వాంఛిస్తున్న మీరకు తమ భూములను నిలబెట్టుకొనే నిమిత్తం హరిజనుల స్థితిగతులు మెరుగుపడడం సాధ్యపడదని ఆమె అన్నారు.

20 అంశాల కార్యక్రమంవల్ల జరిగిన మేలు

20 అంశాల కార్యక్రమం హరిజనులకు పెక్కు విధాల సహాయపడిందని శ్రీమతి చంద్రశేఖరం పేర్కొన్నారు. జాతిపిత అయిన మహాత్మ గాంధి అస్పృశ్యతా నిర్మూలనకు ఇచ్చిన ప్రాముఖ్యాన్ని ఆమె గుర్తుచేసి, కొన్ని గ్రామాలలో ఇప్పటికూడా అస్పృశ్యత వున్నందుకు విచారం వ్యక్తం చేశారు. ఈఅంశంగురించి హరిజన సహాసభకు వచ్చిన మూడు విజ్ఞప్తులను పరిశీలించడం జరిగిందని శ్రీమతి చంద్రశేఖరం వివరించారు. షెడ్యూల్డ్ తరగతులకుచెందినవారు ఒకగ్రామంలోపాదరక్షలు ధరించరాదని, హరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్న కార్యకర్తలు ఒక క్రిమినల్ కేసులో ఇరుక్కొన్నారని ఒక విజ్ఞప్తిలో వున్నదని ఆమె పేర్కొన్నారు.

భూమి సంస్కరణలు

శ్రీమతి చంద్రశేఖరం తమ ప్రసంగంలో భూమిసంస్కరణల సంగతిని ప్రస్తావించి, ఈ విధానాన్ని రద్దుచేసిన చట్టం ఎలా అమలు జరుగుతున్నది కనిపెట్టి చూస్తుందేదుకు నిపా సంఘాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినందుకు హర్షంప్రకటించారు. అయితే ఆస

1976 ఏప్రిల్ 13 మంగళవారం	1976 ఏప్రిల్ 14 బుధవారం
శ్రీ నందనామ సంవత్సర చైత్ర శు॥చతుర్దశి:రా॥9-07 ఉత్తర: ఉ॥ 8-01 హస్త: తె॥ 5-03 వ: సా॥ 3-23 నుంచి 4-47 వరకు	శ్రీ నందనామ సంవత్సర చైత్ర శు॥ పౌర్ణమి: సా॥ 5-19 చిత్త: రా॥ 2-02 వర్జ్యం: మ॥12-08 నుంచి 1-27 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

పాదయాత్రల ఉద్యమం

ఒక సమయంలో ప్రపంచ దృష్టిని సయితం ఆకర్షించిన భూదానోద్యమాన్ని ఆచార్య వినోబాభావే తెలంగాణాలోని పోచంపల్లి గ్రామం నుంచి ప్రారంభించి నేటికి ఇరవై అయిదు సంవత్సరాలైంది. ఇప్పుడు ఆ ఉద్యమం రజతోత్సవ వారం జరుగుతున్నది.

శ్రీ వినోబా తన ఉద్యమాన్ని కార్లలో, రైళ్ళలో, విమానాలలో ప్రయాణంచేస్తూ కాక, పాదయాత్ర చేస్తూ కొనసాగించారు. 1951 సెప్టెంబరు నుంచి ఇప్పటికి ఆయన పాదయాత్రద్వారా ప్రయాణంచేసిన దూరం నలభై వేల మైళ్ళకు పైగానే.

ఈ విషయంలో శ్రీ వినోబా భావేకి ఆదర్శం గాంధీజీ. "భారత దేశం నివసించేది గ్రామాలలోనే" (ఇండియా లివ్స్ ఇన్ హర్ విలేజెస్) అన్నది గాంధీజీ సూక్తి. నిజం కూడా అంతే. ఈనాటికీ సూటికి 80 వంతుల మంది ప్రజలు గ్రామాలలోనే నివసిస్తున్నారు. అందువల్ల భారతదేశం గ్రామాల సమాహారమే. ఈ గ్రామాలు, వాటిలోని కోట్లకొలది ప్రజలు ఆర్థికంగా, సాంఘికంగా, ఇతర విధాలుగా వికాసం చెందినప్పుడే భారత దేశానికి నిజమైన వికాసం. గ్రామాలను విడిచి భారత దేశాన్ని ఊహించలేము.

కనుకనే, గాంధీజీ తన సందేశాన్ని వినిపించడానికి ఫుట్పాత్‌తోపాటు పల్లెలకు విశేష ప్రాధాన్యం ఇచ్చారు. పల్లెనుంచి పల్లెకు పాదయాత్ర చేస్తూ పోయేవారు. ముఖ్యంగా ఉప్పుసత్యాగ్రహ సమయంలో దండియాత్ర, దేశ విభజన సమయంలో నౌఖాలీజిల్లా పాదయాత్ర దేశ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టాలు.

గాంధీజీలో ఆధ్యాత్మిక వారసుడైన శ్రీ వినోబా గాంధీజీ అడుగుజాడలలోనే నడుస్తూ తన భూదానోద్యమ సందేశాన్ని గ్రామీణ ప్రజాకోటికి వినిపించారు. తిరిగి ఈనాడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ నూతన ఆర్థిక కార్యక్రమ సందేశాన్ని దేశానికి వినిపించడానికి గాంధీజీ, వినోబా భావేల అడుగుజాడలనే ఎంచుకున్నారు. ఆమెతోపాటు నేటి నుంచి ఒక వారం రోజుల పాటు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, కాంగ్రెసు అధ్యక్షుడు, కేంద్ర మంత్రులు, లెజిస్లేటర్లు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు. ఇది ఒక విధంగా కాక, పెక్కు విధాలుగా శ్రీ వినోబా సిద్ధాంతాలకు, మన విజయంగా భావించవచ్చు.

పంచవర్ష ప్రణాళికలద్వారా, ఇతర విధాలుగా మనం కలచిన సుమారు ఇరవై అయిదేళ్ళలో ఎంతో అభివృద్ధిని సాధించకపోలేదు. వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి విశేషంగా పెరగకపోలేదు. జాతీయ సంపద వృద్ధి కాకపోలేదు. కాని, వీటి ఫలితాలు ప్రజలలో అధిక సంఖ్యాకులకు అందలేదు. కాగా, సూటికి 40వంతుల మంది కటిక పేదరికంలోనే జీవిస్తున్నారు. దీనికొక ముఖ్యకారణం గ్రామాల అభివృద్ధికి అగ్రప్రాధాన్య మివ్వకపోవడమే. మొదటనే పేర్కొన్నట్టు గ్రామాభివృద్ధిని మించిన దేశాభివృద్ధి లేదు.

ఈ సత్యానికి ప్రధాని ఇరవై సూత్రాల కార్యక్రమం విశేష ప్రాముఖ్య మిస్తున్నది. అయితే, కేవలం ఏదో కొన్ని శాసనాలు చేసినంత మాత్రాన, ప్రభుత్వ స్థాయిలో నిర్ణయాలు జరిగినంత మాత్రాన ఆ కార్యక్రమం జయప్రదం కాబోదు. లక్షలాది గ్రామాలలో అది ఏ విధంగా అమలుజరుగుతున్నదో, దాని ఫలితాలు కోట్ల కొలది గ్రామీణులకు ఎంతవరకు అందుతున్నవో నా యకులు, ప్రజాప్రతినిధులైనవారు స్వయంగా తెలుసుకోవాలి. తమ నిర్ణయాలు తూచా తప్పక త్వరితంగా అమలుజరిగేటట్టు చూడాలి. ఇందుకు ఒక పాదయాత్రా సప్తాహం చాలని మాట నిజమే. కాని, ఈ మహత్కార్యం పట్ల వారి దృష్టిని మరలించడానికైనా అది తోడ్పడగలదని ఆశించవచ్చు.

కేంద్ర ఉద్యోగులపై అభియోగాల విచారణ

త్వరగా తెమల్చాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—తమ మంత్రిత్వ శాఖలలో క్రమశిక్షణ, నిఘాశాఖకు సంబంధించిన అభియోగాలు వున్న వారందరి వ్యవహారాన్ని సమీక్షించి, త్వరగా వాటిని పరిష్కరించే చర్యలు తీసుకొనవలసిందిగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి అందరిని నిబ్బంది శాఖ అభ్యర్థించింది.

కేంద్ర సేవా పరిశోధన (బ్యూరో) నుంచి చాలా మంచి దస్త్రాలు జారీచేసిన వారిపై వచ్చిన ఆరోపణలను గురించిన ప్రాథమిక విచారణ సాధారణంగా మూడు నెలల వ్యవధిలో పూర్తి చేయవలసిందిగా ఈ సంవత్సరం ప్రారంభంలో నిఘా విభాగం ప్రధానాధికారులను నిబ్బంది శాఖ ఆదేశించింది.

నేరారోపణ పత్రం జారీచేయడానికి, దానికి సంబంధించిన నివేదికను దాఖలు చేయడానికి మధ్యవ్యవధి మూడు నెలలకు మించరాదు.

ఈలోగా, పరిపాలనా నిర్వహణ శాఖలలోని నిఘా విభాగాల ప్రధానాధికారులు, నేరాలు అసలు జరుగకుండా నిరోధించే నిఘా చర్యలకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా అభ్యర్థించారు. ఇలా చేయాలంటే అవినీతి పద్ధతులను పెంపొందించడానికి వీలుగా ఇప్పుడు అమలులో వున్న పద్ధతులన్నింటిని క్షుణ్ణంగా సమీక్షించవలసి వుంటుంది. అవినీతి పద్ధతులను నిరోధించడానికి కేంద్ర నిఘా సంఘంలో ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయడం జరిగింది.

క్రమశిక్షణ ఉల్లంఘన అభియోగాల సందర్భాలలో చర్యలు గైకొనడంలో కాలయాపనను తగ్గించడానికి నిఘా సంఘం చేసిన పెక్కు సూచనలు నిబ్బంది శాఖ పరిశీలనలో ఇప్పుడు రంపు

కాఫీ హోటల్‌లో అస్పృశ్యత

కాప్పోలు వ్యక్తికి జరిమానా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఏప్రిల్ 12—ఇక్కడకు మూడు మైళ్ళలో వున్న కొప్పోలు గ్రామంలో ఒక హోటల్ యజమాని హరిజనులకు ప్రత్యేకంగా స్టీలాన్ని, గ్లాసులను కేటాయించి అస్పృశ్యతను పాటించాడనే నేరారోపణను స్థానిక సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ రామవరాపు మోపగా విచారించి ఆ హోటల్ యజమానికి అయిదు వందల రూపాయల జరిమానాను విధించారు.

ఒంగోలు తాలూకా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు తమ సిబ్బందితో వెళ్ళి ఆ హోటల్ యజమానిని అరెస్టుచేసి కోర్టుకు హాజరు పరిచారు.

ఆ హోటల్ యజమాని ఈ విధంగా చాల కాలం నుంచి అస్పృశ్యతను పాటిస్తున్నాడు.

హరిజన మహాసభ

కొన్ని విశేషాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12— నాంపల్లి, అబిడ్స్, బర్కిలార్ ప్రాంతాలలో ఫుట్ పాత్‌లపై అవివాహితులు జీవితాల పరిశ్రమ కార్మికులు చెప్పులు దుకాణాలు పెట్టుకొనడం రివాజు.

కాని, నిన్న ఊరేగింపు వుండడంవల్ల అందులో పాల్గొనడానికి వీలుగా ఆ కార్మికులెవరు తమ దుకాణాలు తెరవలేదు.

అఫ్జల్‌గంజ్‌లో ఒక దోవ మాత్రం భార్య, భర్త, వారి కుమారుడు చెప్పుల దుకాణం పెట్టుకున్నారు. భార్య చెప్పులు కుడుతున్న సమయంలో, "ఊరేగింపు వస్తున్నది; దుకాణం కట్టివేద్దాం" అని భర్త అంటూ గబగబా దుకాణం మూసివేశారు.

* * *

ఊరేగింపు ముందుభాగంలో వీణుగులను, ఖంజెలను అలంకరించడం అనవాయితీ.

కాని, నిన్న జరిగిన హరిజనుల ఊరేగింపులో విరాడంబరంగా వీణుగులు, ఖంజెలు మోసుకువచ్చారు.

లారీ చెట్టుకు ఢీకొనగా ఆరుగురి దుర్మరణం

బెంగుళూరు, ఏప్రిల్ 12— ఇక్కడకు 90 కిలో మీటర్ల దూరంలో వున్న హిందూపూర్ సమీపంలో సుందరహళ్ళి వద్ద ఒక లారీ గత రాత్రి చెట్టును ఢీకొనగా ఆరుగురు మరణించారు. అయిదుగురికి గాయాలు తగిలాయని పోలీసులు నిన్న ఇక్కడ తెలిపుతున్నారు.

చనిపోయినవారిలో ముగ్గురిని గుర్తించడం జరిగింది.

లారీ మైసూరునుంచి బెంగుళూరు వస్తుండగా ఈ ప్రమాదం సంభవించినది.

చెరకు పంటకు పట్టే రకరకాల తెగుళ్ళు నివారణలు

(క్రిందటి మంగళవారం తరువాయి)

ప్రాయము పుచుగు మచ్చెలద్వారా రాష్ట్ర ప్రాంతాలకు వ్యాపిస్తుంది. చెరకుపక్క రణపిట్టలు ఏర్పడిన తరువాత పొలము పుచుగు ఆక్రమిస్తుంది. రణపుల వద్ద చేరి క్రమేపి చెరకుగడ అంతటా వ్యాపిస్తుంది. వర్షకాలం తరువాత పుచుగు అభివృద్ధి చెంది ఎక్కువగా చెరకు చివరి భాగంలో కనబడుతుంది. ఆకుల తొడిమలు చెరకు గడలకు అంటిపెట్టుకొని వుండే రకాలకు ఈ పుచుగు బాధ హెచ్చు. గుంపులు గుంపులుగా ఈ పుచుగులు చెరకు గడమీద కనిపించి రసం పీల్చివేస్తాయి. చెరకు పెరుగు గ్రుక్కిపోతుంది. చెరకు రసాలం 40 శాతంవైగా తగ్గుతుంది. రసంలో కరిగిశక్కర ఎనిమిది శాతంవైగా తగ్గుతుంది. ఈ పుచుగుకు దైన మైనంవంటి పదార్థం కప్పబడిన గుంపుగా చుక్కలవలె కనబడుతుంది. ప్రస్తుతం ఇది సర్కారు జిల్లాలలో ఎక్కువగా కనబడుతున్నది.

చెరకు నాటేటప్పుడు శ్రద్ధవహించి ఈ పుచుగు కనబడిన ప్రాంతాల నుంచి విత్తనం తేకూడదు. చీడలు, తెగుళ్ళులేని మంచి విత్తనం వాడాలి. విత్తనం నాటే ముందు చెఱకు ముచ్చెలను వేడినీళ్ళలో 44 డిగ్రీ సెంటి గ్రేడు వద్ద 30 నిమిషాలు వుంచి తీసి, చల్లారిన తరువాత నాటాలి. లేక మలాథియాన్ ఇ. సి. 50 మంది 0.1 శాతం అనగా 200 మిలీ లీటర్లమందును 100 లీటర్ల నీటిలో కలిపి ఆ ద్రావణంలో ముచ్చెలను 15 నిమిషాలువుంచి తీసినాటాలి. ఈ పద్ధతిని తప్పక అవలంబించాలి. చెరకు రోటలు ఎక్కిన తరువాత నాటిన నాలుగు మాసాలలో గడలంతా అంటిపెట్టుకొని వుండే ఎండుఆకులు తొడిమలతో సహా తెంచివేయాలి. ఆకులు తీసిన తరువాత గడలపై మలాథియాన్ 0.1శాతం మందు అనగా 720 మిల్లీలీటర్ల మందును 360లీటర్లనీటిలో కలిపి చల్లాలి. లేదా డైమిథోయేట్ ఇ. సి. 30 మంది(రోగోరు) 0.1 శాతం అనగా 330 మిల్లీ లీటర్ల మందును 100 లీటర్ల నీటిలో కలిపి చల్లాలి. ఎకరానికి 360లీటర్ల మందు, నీళ్ళకావాలి. గడలు బాగా తడిసి ఆకుల తొడిమలలోనికి మందు నీళ్ళు పోయేట్టు పిచికారి చేయాలి.

పైనిస్టాన్ లేక సాల్వినిక్సు గుళికలు ఎకరానికి 20 కిలోలు చొప్పున దుబ్బులమీద 3-4 అంగుళాల లోతున గాళంతీసి మందు గుళికలుచేసి పట్టిలో కప్పాలి. గుళికలలోపాటు 10-15 కిలోల యూరియా కలిపివేసినమందు త్వరగా-ఎనుచేస్తుంది.

చెరలు (పెరపైట్టు):—చెరలు పీటి పనల చేసి మొక్క భూమిలోపల, ఎర్రపెర్రగా నేలలోపల ఎక్కువగా కనిపిస్తాయి. చెరకు ముచ్చెలను దొలిచి కప్పి రసిపేస్తాయి. మొలక చెల్లకుండుంది. పడిగిన చెరకు కింద కాగానికి చెరలు పట్టడంవల్ల దుబ్బులు చచ్చిపోతాయి. లిండేన్ 10శాతం గుళికలు ఎకరానికి నాలుగు కిలోగ్రాములు ముచ్చెలు నాటే ముందు దాళ్ళలో వేయాలి. హెప్టాక్లోర్ అయిదు

పోటీ పంటలు

శాతం లేక క్లోరిడేను 14 శాతం లేక ఆల్డ్రిన్ అయిదు శాతం మందులు ఎకరానికి 20 కిలోగ్రాములు చొప్పున చెరకు నాటే ముందు భూమిలో వేసి మట్టిలో కలియబెట్టాలి. తోటకు నీరు దగ్గర దగ్గరగా కట్టాలి.

పైన ఉదహరించిన అయిదు పుచుగులు కాక సిందివల్లి (మిలీబగ్గు), పేలు (మైట్సు) మిడతలు, కాండం తొలుచు పురుగు (ఇంటరు నోడు బోరరు) శిఖరం తొలుచు పురుగు (టాప్ షూట్ బోరర్) చెరకు పైరునకు పట్టం కలుగజేస్తాయి.

సిందివల్లి (మిలీబగ్గు) బరువు ఎక్కువగావున్న సంవత్సరాలలో నీటి పనల లేని తోటలలో ఎక్కువగా కనిపిస్తుంది. ఆకుల తొడిమల దగ్గర తెల్లగా పుచుగులు కనబడతాయి. మార్చి-ఏప్రిల్ మాసాలలో ఎక్కువగా కనబడుతాయి. మలాథియాన్ మందు 0.2 శాతం (400 మిల్లీలీటర్ల మలాథియాన్ ఇ. సి. 50 మంది 100 లీటర్ల (నీటిలో కలిపి)గాని మెనిట్రోథియాన్ మందు 0.03 శాతం (60 మిల్లీలీటర్ల మెనిట్రోథియాన్ ఇ. సి. 50 మంది 100 లీటర్ల నీటితోకలిపి) చల్లాలి. ఎకరానికి 360 లీటర్ల మందు నీళ్ళకావాలి.

పేలు :- (మైట్సు) వేసవిలో వాడలేని సమయంలో ఆకుల మీద ఇవి చేరి రసం పీల్చుతాయి. ఆకులపై ఎర్రపుప్పులు ఏర్పడుతాయి. పేలు లగ్గడానికి పెరా థియాన్ ఇ.సి. 50 మందు 20 మిల్లీ లీటర్ల మూడు లీటర్ల నీటిలో కలిపి రెండు సార్లు వారానికి ఒకసారి చల్లితే తగ్గుతుంది. ఎకరానికి 360 లీటర్ల మందు నీళ్ళు కావాలి. నీటిలో కరిగే గంధకం మందు 29 గ్రాములు నాలుగున్నర లీటర్ల నీళ్ళలో కలిపి ఆకులపై చల్లి కూడా ఈ పుచుగును నివారించవచ్చు.

మిడతలు:- (గ్రాస్‌హాపర్సు):- ఒక్కొక్కప్పుడు మిడతల సంఖ్య మితిమీరి చెరకు ఆకులను ఈనెలను వదలిపెట్టి సంపూర్ణంగా తినివేస్తాయి. బి.హెచ్.సి 10 శాతం పొడిమందును ఎకరాకు 10 కిలోగ్రాముల చొప్పున చల్లి నివారించవచ్చు.

కాండం తొలుచు పురుగు (ఇంటరు నోడు బోరరు) : తొలుచు పురుగు నివారించడానికి 0.04 శాతం ఎండ్రిన్, ఇ.సి. 20 శాతం మందును, అనగా 200 మిల్లీలీటర్ల మందును 100 లీటర్ల నీటిలో కలిపి చెరకు మొక్కలు 120 రోజులు వయస్సు దాటిన తరువాత పిచికారి చేయాలి. మూడువారాల కొకపర్యాయం మూడుదఫాలు పిచికారి చేయాలి. ఎకరానికి 360 లీటర్ల మందునీళ్ళు కావాలి.

శిఖరం తొలుచు పురుగు :- (టాప్ షూట్ బోరర్) ఈ పురుగు నెల్లూరుజిల్లా నుంచి మార్చి వరకు అగుపడుతుంది. మొక్కమీద పొడి (శిఖరం) వాడిపోతుంది. మొక్కమీద (శిఖరం) తొలుచడం వల్ల మొవు చచ్చిపోతుంది. కణుపుల కళ్ళ నుంచి మొలకలు వస్తాయి. ఎండ్రిన్ ఇ. సి. 20 మందు 0.02 శాతం అనగా 100 మిలీ లీటర్ల మందును 100 లీటర్ల నీటితోకలిపి పిచికారి చేయాలి. ఎకరానికి 360 లీటర్ల మందు నీళ్ళు కావాలి.

—శ్రీ గోనా రామారావు

రాజ్యాంగం హరిజనులకు కల్పించిన సౌకర్యాలు

స్వరాజ్యం కోసం సమరం జరిగే రోజులలో మహాత్మా గాంధి, జవహర్ లాల్ నెహ్రూ, తదితర జాతీయ నాయకులు అట్టడుగున పడివున్న వారిని సముద్ధరించడానికి, అంటరానితనాన్ని నిర్మూలించడానికి రంకణం కట్టుకొన్నారు. డాక్టరు అంబేద్కర్ వారికి ప్రత్యేక సదుపాయాలు, రక్షణలు కలుగచేయడానికి ఎంతోకృషి చేశారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగ చట్టం రూపొందింది. ప్రజలందరికి న్యాయం కలుగచేయడం, సమానావకాశాలు కల్పించడం, ప్రజల మధ్య విభేదాలు పాటించకుండడం, సౌభ్రాతృత్వం పెంపొందించడం రాజ్యాంగచట్టం ధ్యేయం. అయితే, సాంఘిక దురాచారాలు గురియై అట్టడుగున పడివున్న హరిజనుల పురోభివృద్ధికి కొన్ని రక్షణలు, ప్రత్యేక సదుపాయాలు రాజ్యాంగ చట్టంలో పొందుపరచారు. వాటి అమలుకు కాలపరిమితి నిర్ణయించారు.

విద్యా సదుపాయాలు

హరిజనుల అభివృద్ధికి విద్య తోడ్పడుతుంది. విద్యవలన మూఢ విశ్వాసాలు తొలగిపోతాయి. తమ హక్కుల కోసం ఆందోళన సాగించడానికి ధైర్యం కలుగుతుంది. ఆర్థిక స్థోమత, సమాజంలో గౌరవం లభిస్తాయి. అందువలన రాజ్యాంగ చట్టంలో విద్యా సదుపాయాలు కల్పించే అర్టికిల్సు పొందుపరిచారు. అర్టికిల్ 46 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు హరిజనులకు, బలహీన వర్గాల వారికి విద్యాసదుపాయాలు, ఆర్థిక స్థోమతను కలుగ చేయవలసివుంది. ఈ సదుపాయాలు కల్పించడంలో న్యాయసంబంధమైన చిక్కులు ఏర్పడినందున, 1951 లో ప్రాథమిక హక్కులకు సంబంధించిన 15, 29 (2) అర్టికిల్సు సవరించారు. ఈ సవరణవల్ల విద్యా సంస్థలలో కొంత శాతం సీట్లు కేటాయింపుకు విద్యాసంబంధంగా ప్రత్యేక సదుపాయం కల్పించడానికి ప్రభుత్వాలకు అధికారం లభించింది.

ఆర్థిక సదుపాయాలు

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు లభించే వేతనాలు చాలా తక్కువ. సంవత్సరం పొడుగునా వారికి పనులు లభించవు. అందువల్ల గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయకూలీలు ఆర్థికంగా ఎంతో యిబ్బందిపడుతున్నారు. వ్యవసాయ కూలీలలో ఎక్కువ శాతం హరిజనులే. అట్టి కూలీలకు ఆర్థికస్థోమతను కల్పించడానికి పని రాజ్యాంగ చట్టం తోడ్పడుతుంది.

43వ అర్టికిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం కూలీలకు సుఖవంతమైన జీవితాన్ని గడిపడానికి సరిపోయే వేతనాలుండేటట్లు చేయాలని వుంది. అంతేకాక, వేతనాలకు సంబంధించి సంతవరకు ఒకే విధమైన పనికి స్త్రీ, పురుషుల మధ్య అర్టికిలు 39 (డి)ప్రకారం వివక్షత పాటించకూడదు. శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో ఇది ఒక అంశమైనందున, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధవహించి కూలీలకు కనీస వేతనాల చట్టాలను పెంచాయి. ఒకే విధమైన పనిచేసే స్త్రీలకు, పురుషులకు సమాన వేతనాలు ఇవ్వాలని నిర్ణయించాయి.

ఉద్యోగాల రిజర్వేషన్లు

అర్టికలు 16(1)ప్రకారం ప్రభుత్వోద్యోగాలలో ప్రజలందరికీ సమానావకాశాలు కలుగచేయవలసి వుంది. అలాంటప్పుడు విద్యలో వెనుకబడిన హరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాలలో తగినంత ప్రాతినిధ్యం దొరకడం దుర్లభమవుతుంది. అందువలన ఈ అర్టికిల్‌లో నాలుగవ క్లాజును చేర్చారు. అర్టికిల్ 16 (4) ప్రకారం ప్రభుత్వోద్యోగాలలో హరిజనులకు కొంతశాతం సీట్లు కేటాయించడానికి రాష్ట్రాలకు అధికారం లభించింది. ఉద్యోగాలలో హరిజనులకు గల హక్కులు 335వ అర్టికిలులో సేర్చారు. దానిద్వారా రిజర్వేషన్ చేయని ఉద్యోగాలలో కూడా అర్హత కలిగిన హరిజనులను నియమించడానికి వీలుకలుగుతుంది.

పార్లమెంటు, అసెంబ్లీలలో రిజర్వేషన్లు

హరిజన ప్రతినిధులయితే తమ ప్రజల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయగలరని విశ్వాసంతోను, పరిపాలనలో కూడా వారికి అవకాశం కల్పించడం దృష్టిలో ఉద్దేశంతోను, పార్లమెంటులో, అసెంబ్లీలలో కొన్ని స్థానాలు ప్రత్యేకించారు. అర్టికిల్సు 330, 332 ప్రకారం ఈ సదుపాయాలు వారికి లభిస్తాయి. రిజర్వుడు స్థానాలకు హరిజనులు మాత్రమే పోటీ చేయవలసి వుంటుంది. అయితే, జనరల్ సీట్లకు హరిజనులు కూడా పోటీచేయవచ్చు. మొదట ఈ రిజర్వుడు స్థానాల కొనసాగింపుకు గడువు నిర్ణయించబడింది. అయితే, హరిజనులు అనుకొన్నంత అభివృద్ధి చెందనందున రిజర్వుడు స్థానాల కేటాయింపు గడువును మరికొన్ని సంవత్సరాల వరకు పొడిగించారు.

అస్పృశ్యతా నిర్మూలన

అంటరానితనం ఒక సాంఘిక దురాచారం. తరతరాలుగా వున్న ఈ దురాచారాన్ని నిర్మూలించడానికి గట్టి ప్రయత్నాలు జరుగుతున్నవి. ప్రజాస్వామ్యంలో వివిధ కులాల, జాతుల మధ్య సామరస్యత అవసరం. అందువల్ల అర్టికిలు 17 అస్పృశ్యత పాటింపును నిషేధించింది. అంతే నిషేధించి, అస్పృశ్యతా నిర్మూలనకు ఉపకరించేటట్లు పార్లమెంటు చట్టాలు చేయడానికి అవకాశం కలిగింది.

స్పెషల్ ఆఫీసర్ నియామకం

338 వ అర్టికిలు కింద రాష్ట్రపతి స్పెషల్ ఆఫీసరును నియమిస్తారు. ఆ ఆఫీసరును షెడ్యూల్డు కులాల, తెగల కమిషనర్ అంటారు. 338 (2)వ అర్టికిలు ప్రకారం హరిజనులకోసం ఏర్పాటు చేసిన రక్షణలు, ప్రత్యేక సదుపాయాలు అమలు చేసే తీరును సమీక్షించి, వారి సమున్నతికి తీసుకొనదగిన చర్యలను సూచిస్తూ రాష్ట్రపతికి ఒక నివేదికను సంపరాస్తారు. ఆ కమిషనర్ ఇప్పటివరకు పెక్కు నివేదికలను సమర్పించారు. వారి అభివృద్ధికి ఆధునాతనమైన సలహాలు అమలుచేస్తున్నారు.

వారికి రాజ్యాంగచట్టం కలుగచేస్తున్న సదుపాయాలకు కాలపరిమితి నిర్ణయించారు. అలోగానే వారిని అభివృద్ధిలోనికి తీసుకొనవలసి వుంటుంది. రాజ్యాంగచట్టం ప్రసాదించిన పెక్కు సదుపాయాలను తు. చ. తప్పకుండా అమలు చేయగలిగితే హరిజనులను అనతికాలంలోనే పురోగామి వర్గంగా తీర్చిదిద్దవచ్చు.

పొగాకు రైతులకు బోనస్

ఢిల్లీలో జరుగుతున్న భారతీయ వ్యవసాయ కాంగ్రెసులో ఆంధ్ర ప్రతినిధి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— అఖిలభారత స్థాయిలో పొగాకు రైతుల సంస్థను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు పొగాకు బోర్డు సభ్యుడు శ్రీ జి. సీతారామయ్య నేతృత్వంలో ప్రకటించారు. వ్యవసాయ వ్యవహారాల భారతీయ మహాసభలో పాల్గొనేందుకై ఇక్కడకు వచ్చిన 25మంది సభ్యులు గల బృందానికి శ్రీ జి. సీతారామయ్య నాయకత్వం వహిస్తున్నారు.

బృందంలో నెల్లూరు, ఒంగోలుకు చెందిన పొగాకు రైతులు కూడా వున్నారు. తమ సమస్యలకు ఒక పరిష్కారం కూర్చడం కొరకు రాష్ట్రం పొగాకు రైతుల సంస్థ ఏర్పడివున్నందున ఇతర రాష్ట్రాల పొగాకు రైతులు కూడా సంఘంగా వున్నారని శ్రీ సీతారామయ్య అన్నారు.

వివిధ అంశాలపై చర్చలు జరిపేందుకు మహాసభను ఉపసంఘాలుగా ఏర్పాటు చేశారు. పొగాకు, జనుము రైతుల సమస్యలపై చర్చలు జరిపేందుకు ఏర్పాటయిన ఉప సంఘానికి శ్రీ జి. సీతారామయ్యను అధ్యక్షుడిగా నియమించారు. చెరకు, ప్రత్తి రైతుల సమస్యలను మిగిలిన ఉప సంఘాలు చర్చిస్తాయి. ఆయన అధ్యక్షోపన్యాసంలో శ్రీ సీతారామయ్య చేసిన సూచనలను దిగువ సభ్యులు అమోదించారు.

వ్యాపారస్థులు చెరకు రైతులను చెల్లిస్తున్నట్టుగానే లాభాలలో కొంత బోనస్సు పొగాకు రైతులకు కూడా చెల్లించాలనియాయన సూచించారు. దురదృష్టవశాత్తు అక్షరాలు పొగాకు రైతులకు పర్తులకు రుణం ఇవ్వాలని ఆయన కోరారు. వ్యాపారులు అమలు పరుస్తున్న పరిపాటి విధానాన్ని అనుసరించి తీసుకొన్న వ్యాపారస్థులు రైతులకు ఆలస్యంగా డబ్బు చెల్లిస్తున్నారని ఆయన అన్నారు.

పొగాకు పరిశ్రమలో పొగాకుతో పాటు ఇంకా ఇతర పట్టుబట్టలను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవడానికి ఆలోచించాలని శ్రీ సీతారామయ్య కోరారు.

ఇంకా ఆయన దేశీయ సూచనలలో ఉత్పత్తి అక్కరలను రోడ్డుపడేలా, ఎక్కువ మార్కెట్లో మార్చుట, ప్రస్తుతం వున్న పొగాకు బ్యాచ్, ఎగుమతి, మార్కెటింగ్ విషయాలలో మార్పులు మొదలైనవి వున్నాయి.

ఈనాటి జనవాక్యం

"రాముడికి సీత ఏమవుతుంది?"

"రాముడికి సీత ఏమవుతుంది" అనే శీర్షికతో శ్రీ అయోధ్య ప్రాజెక్టును వ్యాసాలు గురించి ఇప్పటివరకు శ్రీ సుబ్బారావు వ్రాసిన రెండో అది యుగతరంగై చెడు ప్రభావం మా పుణ్యభూమి రాష్ట్రపతి అనుమతినంగా కనిపిస్తుంది. దీనికి కారణం శ్రీ అయోధ్య ప్రాజెక్టుపై పరిశోధన వ్యాసాలు కావడమే. ఇది సంప్రదాయం అంశం కాదు. ఇక్కడ మన్నిల్లలో వున్న "భక్తి" భావానికి చెడుపు చేయడం జరుగవచ్చు. ఇంతేకాదు. సామాజిక ప్రయోజనం ఈ రచనలలో వున్నది. శ్రీ అయోధ్య వ్యాసాలు "విమర్శలు" కానేకావు. ప్రపంచంలో ఎన్ని రామాయణాలు వున్నాయో వాటిలో సీతారాముల్లు ఎలా వర్ణించారు—ఇట్టి అంశాలను వెలుగులోకి తీసుకుపోవడమే ఈ వ్యాసాల లక్ష్యం. కనుక కలతపడడం కంటె ఈ వ్యాసాలలో రామాయణలక్షణాలు వుంటే సహేతుకంగా చేర్చుకుంటే బాగుంటుంది.

—వి.ఎస్. అవధాని, విజయవాడ

* * *

అయోధ్యగారి "రాముడికి సీత ఏమవుతుంది" అనే వ్యాసంపై 7-1-76న ఇచ్చిన్నుంచి శ్రీ సుబ్బారావు వ్రాసిన అభిప్రాయాన్ని చదవాను. వారు ఎందుకలా అభిప్రాయపడుతున్నారో అర్థంకావడం లేదు.

ఈ వ్యాసంవల్ల పిల్లలకు ఏమీ హానిలేదు సరికదా వారిలో విమర్శనాత్మకమైన శక్తి పెరుగుతుంది. అయోధ్యగారిని, వారి వ్యాసాలను ప్రచురిస్తున్న పుస్తకాలను అభినందిస్తున్నాను.

కె.ప్రభాకరరావు, డి. వెంకట అప్పారావు, విజయవాడ

ఉపాధ్యాయుల ప్రాతినిధ్యం రద్దు

కాసనసమితిలో ప్రాతినిధ్యం రద్దు పర్చాలు ప్రాతినిధ్యం కోసం ప్రాటలాడుతుండగా, వున్న ఉపాధ్యాయ ప్రాతినిధ్యాన్నే రద్దు చేయబూనడం అనౌచిత్యం. ప్రాథమికోపాధ్యాయులకు కూడా ప్రతినిధులను ఎన్నుకునే హక్కును కల్పించాలి.

ప్రభుత్వోద్యోగుల సంఘీభావానికి అనేక పథకాలను రూపొందిస్తున్న ప్రస్తుత మంత్రి వర్గం ఉదాత్తతతో పునరాలోచించి సంఘ నిర్మాతలయిన ఉపాధ్యాయులకానికి లాభాధాన్ని కలిగించవలసి. కాసన సమితిలో ఉపాధ్యాయ ప్రతినిధులను కొనసాగించనీయ వలెనని కోరుతున్నాను.

కె.శివరాం, గిద్దలూరు, ప్రకాశం జిల్లా

చిత్ర సీమ

'త్రిభాషా తారా'

"జరుగుతున్న కథ— తెలుగులో నేను నటిస్తున్న మూడవ చిత్రం. ఇప్పుడు మరో రెండు చిత్రాలు అంగీకరించాను. తమాషా ఏమిటంటే — ఒక చిత్రానికి, మరో చిత్రానికి ఏ మాత్రం సంబంధం లేనివి నా పాత్ర పోషణ. అంటే వైవిధ్యమున్న పాత్రలు లభించాయి !" అన్నది వర్ధమాన తార సుమిత్ర, ఇటీవల నాతో మాట్లాడుతూ.



"జరుగుతున్నకథ" లో సుమిత్ర

"పల్లవి తల్లి" చిత్రం ద్వారా కథానాయికగా పరిచయమైన సుమిత్ర స్వతహాగా మలయాళీ అమ్మాయి అయినప్పటికీ, తెలుగు ఎంతో శుద్ధంగా మాట్లాడుతుంది. సుమిత్ర తెలుగు, తమిళ, మలయాళ భాషా చిత్రాలలో నటించి "త్రిభాషాతార"గా మంచి పేరు తెచ్చుకున్నది. తమిళంలో సుమిత్ర నాయికగా నటించిన "అవళుం చెన్ తానే" చిత్రం అఖండ విజయం సాధించింది. ప్రస్తుతం సుమిత్ర నటించిన "





హైదరాబాదులో రాష్ట్ర హరిజన మహాసభల సందర్భంగా నిర్మించిన ద్వారాలు

బలహీనవర్గాలకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణలు

గ్రామాలలో హరిజనులకు గృహనిర్మాణంలో సహాయం

హైదరాబాద్‌సభలో శ్రీరఘురామయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— గ్రామీణ ప్రాంతాలలో హరిజనులకు గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయడంలో సహాయం అందజేయడానికి ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయాలని కేంద్రం రాష్ట్రాలను కోరిందని, ఆంధ్రప్రదేశ్ అట్టి సంస్థను ఏర్పాటు చేయగలదని ఆశాభిస్తున్నామని కేంద్ర హోంశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అన్నారు.

నేటిరాత్రి హరిజన మహాసభ సాంస్కృతిక కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, పట్టణాలలోని అన్ని వర్గాలవారి గృహనిర్మాణానికి "హడ్కో" సంస్థవున్నదని, అదే ప్రాతిపదికపై హరిజనులకు గృహ నిర్మాణానికి సంస్థను ఏర్పాటు చేయడం సమంజసమని ఆయన అన్నారు.

అట్టి సంస్థ హరిజనుల ఇళ్ళ నిర్మాణానికి ఋణ సహాయం అందజేయాలని ఆయన చెప్పారు.

తన సూచనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హరిజనులు సన్నద్ధంగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు.

హరిజన మహాసభకు పెద్దఎత్తున నిర్వహిస్తున్నందుకు శ్రీ రఘురామయ్య ముఖ్యమంత్రిని ప్రశంసించారు.

మేయర్ గవర్నర్ శ్రీ భండారి ప్రసంగిస్తూ, గిరిజనులకు భూపాలించిన రక్షణ ప్రణాళికవలె షెడ్యూలు కులాల అభివృద్ధికి కూడా ఒక ప్రణాళికను రచించాలని కోరారు.

కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజనరసిం యాదవ్ కూడా ప్రసంగించారు.

బంగ్లాదేశ్‌లో తుపాను

50 మంది దుర్మరణం

ఢాకా, ఏప్రిల్ 11—నిన్న సాయంత్రం బంగ్లాదేశ్‌లోని మూడు జిల్లాలలో సంభవించిన తీవ్రమైన తుపాను వలితంగా 50 మంది మరణించారు. 1000 మందికి పైగా గాయపడ్డారు.

ఖరీదుపూర్ జిల్లాలో ఈ తుపానువల్ల ఎక్కువ నష్టగరిలింపని, ఈ జిల్లాలోని మృతుల సంఖ్య 30 మరణ ఉన్నదని అధికారవర్గాలు చాటు చేస్తున్నాయి.

ప్రజల జీవన సితిని చక్కదిద్దే కృషి

సటీనటులు పాల్గొనాలని శ్రీ శివాజీ గణేశన్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 11—నేనుప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలయి, దానిని ప్రభావంతంగానికి నటీనటులు కృషిచేయాలని ప్రఖ్యాత తమిళ సినీ నటుడు పద్మశ్రీ శివాజీగణేశన్ నేడు విజ్ఞప్తి చేశారు.

స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన ప్రసంగిస్తూ, విజయవాడలో, మద్రాసులో మరియు పట్టణంలోనైనా నా మరికొందరు కనిపిస్తారు యని, వాటిని దాగుచేసి, పేద జీవితాలను సుఖమయంచేయడం, ప్రజలకు సేవచేయడం పట్ల ఏ వ్యక్తిలో వున్నవారయినా తమ దృష్టిని కేంద్రీకరించాలని కోరారు. నటీనటులు ప్రజలకు మార్గదర్శకులు కావాలని ఆయన అన్నారు.

తమిళనాడు కాంగ్రెసు రాజకీయాలలో ప్రముఖపాత్ర నిర్వహించే శ్రీ శివాజీ గణేశన్, ఆర్కాడు కామరాజ్ మరణానంతరం తిరుగు కాంగ్రెసులో చీలికను అయిన పరిస్థితులను వేర్కొన్నారు సినిమా నటులు తమిళనాడు రాజకీయాలలో నిర్వహిస్తున్న పాత్రను ఆయన ప్రస్తావించారు. ప్రజల మధ్యలో జీవిస్తున్నామను తమ ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి ఇదో దిశగా, రోజువారున్నదే తమ ఆశాంతి అని ఆయన అంటూ, తమపట్ల చూపిన గౌరవాభిమానాలకు ప్రేక్షకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సభకు శ్రీ ఉట్లపాటి బుచ్చిబాబు అధ్యక్షత వహించారు. జస్టిస్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ జి. చంద్రప్రకాశం, జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ వి. విశ్వేశ్వరరావు వేదికపై ఆసీనులయ్యారు. ప్రేక్షకులలో ఉపాధ్యక్షులు శ్రీ కూని గోపాలకృష్ణ రాయల స్వాగతం పలికారు. శ్రీ టి. వరదరంజన్ సంఘకార్యదర్శి చేశారు. ప్రముఖ నర్తకులు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు, నవయుగ పిక్చర్స్ జనరల్ మేనేజరు శ్రీ పాత్రుడు సత్యయ్య కూడా సభలో పాల్గొనడానికి హాజరయారు.

విజయవాడలో 'సోగ్గాడు' చిత్రం నూరునాళ్ల పండుగ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 11—"సోగ్గాడు" చిత్రం 19 కేంద్రాలలో పందరోజులు ఆడిన సందర్భంగా నేటి సాయంత్రం ఇక్కడి మునిసిపల్ స్టేడియంలోని ఆవరణలో రంగస్థలంలో వేలాది ప్రజానీకం మధ్య ఆనందోత్సవాలతో ఘనంగా జరిపారు. సినీ ప్రొడ్యూసర్స్ సర్వీసుగా పేరుగల విలింగ్ టాకీస్ సంయుక్తంగా ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ నటుడు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు అధ్యక్షత వహించారు.

ముఖ్యఅతిథిగా వేదికలో పాల్గొన్న పద్మశ్రీ శివాజీగణేశన్ తెలుగులో మాట్లాడుతూ, నిర్మాత రామానాయుడు, నటీనటులు అందజేశారు. శోభనబాబు చిరంజీవి, హీరోయిన్ చెరగుచయార్జీర్ ఆదు ఆయన ప్రశంసించి, సినీమా పరిశ్రమలో ఇటు వంటి ఉదాహరణ నటీనటులు రావలసిన అవసరాన్ని వేర్కొన్నారు.

ప్రముఖ నటి సుహాసిని శ్రీ చిత్రాన్ని ప్రదర్శించిన థియేటర్‌వారికి, డిస్ట్రిబ్యూటర్లకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు నిర్మాత తరఫున మెమెంటోలు అందజేశారు. థియేటర్‌లవారు అందజేసిన బహుమతులను ఆమె, నిర్మాత రామానాయుడుకి ఇచ్చారు. సురేష్ ప్రొడక్షన్స్ నిర్మించి శ్రీ రామానాయుడును మనంగా సత్కరించారు.

శ్రీ రామానాయుడు ప్రసంగిస్తూ, చిత్రం విజయవంతమయితే పచ్చే ధనం లోను, ఆనందంలోను ఎంతలో పాలు పంచుకుంటున్నారు. సహకారులయిన ప్రతి రూపాయలో నిర్మాతకు 24 పైసలు మాత్రం వస్తుంటుంది. అయితే ఆనందం మాత్రం అందరం సమానంగా పంచుకుంటామని అన్నారు. చూపప్రాంతాలకు వెళ్ళుతూ ఆంధ్ర గ్రామ సీమలలోనే చిత్రీకరించిన "సోగ్గాడు" ఘనవిజయంలో సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సోగ్గాడు చిత్ర నాయకుడు శ్రీ శోభన్ బాబు మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాత్రకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారు. ఏ చిత్రమైనా విజయం సాధించినపుడే నటీనటులకు, సాంకేతిక నిపుణులకు పేరు వస్తుందని, ఎంత గొప్పగా గ్రహించారు నటనున్నా, విజయం పొందని చిత్రాలలో అటువంటి క్యారక్టరాదనిఅన్నారు. శివాజీ గణేశన్‌కు, కృష్ణకు బాపయ్యకు, నిర్మాత రామానాయుడుకు, నవయుగ విలింగ్ తరఫున శ్రీ కృష్ణకుమారి మంత్రిగారికు, ఈ చిత్రంలోని సోగ్గాడు పాత్రకు ప్రేరణ అయిన తమ బాబాయి కోడనాథుడికి ఆయన వ్యక్తిగతంగా మెమెంటోలు అందజేశారు.

నాయర్ జయచిత్ర మాట్లాడుతూ, తెలుగులో తమ తొలిచిత్రమైన సోగ్గాడు 100 రోజులు ప్రదర్శింపబడినందుకు ఆనందం వ్యక్తం చేశారు. నిర్మాత శ్రీ రామానాయుడుకు కృతజ్ఞతగా ఉంగరం బహూకరించారు.

హాస్యనటుడు శ్రీ అల్లు రామలింగయ్య సహనటీనటులను, సాంకేతిక నిపుణులను అభినందించి, వ్యాపారం గ్యారంటీలేని చిత్ర పరిశ్రమలో కూడా నిర్మాత శ్రీరామానాయుడు ధైర్యంతో పెట్టుబడి పెట్టడం ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమం చివరలో "నారాయణమ్మ" పాట పాడి ప్రేక్షకులను అలరించారు. తమిళ, తెలుగు హాస్యనటులు పాల్గొన్న హాస్యోక్తులతో ప్రేక్షకులను పరవశింపచేసి నవ్వించారు. నటుడు మాడాల, దర్శకుడు బాపయ్యకూడా ప్రసంగించారు.

కుమారి జయసుధ, శ్రీమతి మాధవి, రమణమూర్తి ఉత్తమ నటీనటులు అనే పేరు పొందారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను ఆనందపరచింది. ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను ఆనందపరచింది.

హైదరాబాద్ సమీపంలోని ఇ. సి. ఐ. ఎల్. ప్రగతి

ఉత్పత్తి, వాణిజ్యం గణనీయంగా పెరుగుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 — హైదరాబాద్ సమీపంలోని పర్వతపురిలో ప్రభుత్వ రంగంలోగల "ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా" సంస్థ 1976-78 లో 20 కోట్ల పెట్టుబడులను పూర్తిచేసింది. 1976-77 లో సుమారు 20 కోట్ల పెట్టుబడులను పూర్తిచేసింది. ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. ఎస్. రాజగోపాలయ్య, పత్రికా గోష్ఠిలో వెల్లడించారు. ఇటీవల ముగిసిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ 28.50 కోట్ల రూపాయల విలువైన ఉత్పత్తి జరిగి 26.50 కోట్ల రూపాయల వ్యాపారం జరిగిందని ఆయన వివరించారు. అంతకు ముందు సంవత్సరం 20.45 కోట్ల విలువైన ఉత్పత్తి జరిగి 19 కోట్ల రూపాయల వాణిజ్యం జరిగిందన్నారు.

1967 లో సంస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి సంస్థ స్వయం సమృద్ధిని సాధిస్తూ, అభివృద్ధిని ఎలక్ట్రానిక్స్ సామగ్రి తయారు చేస్తున్నది.

అనుబంధ కేంద్రాలను అభివృద్ధి "సంగ్రోద్ నిజిద్యు"ను కూడా ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ప్రాధాన్యంగా తయారు చేసింది.

1967-68 లో సంస్థ ప్రారంభించిన నాటికి ఉద్యోగులు 928 మంది కాగా ఇప్పుడు 5,938 మంది పనిచేస్తున్నట్టు డాక్టర్ రాపు తెలియచేశారు.

హరిజన మహాసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 11—హరిజనులకు, ఇతర బలహీన వర్గాల వారికి కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా నిషేధించడానికై ప్రత్యేకచట్టాన్ని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జెంగళరావు ప్రకటించారు.

రాష్ట్ర హరిజన మహాసభలలో అధ్యక్షోపన్యాసం చేస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం వెల్లడించారు. గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించడానికి చట్టబద్ధమైన ఏర్పాటు ఉన్నదని, హరిజనులు, ఇతర బలహీన వర్గాలవారి విషయంలో కూడా ఇటువంటి రక్షణనే కల్పించడానికి ప్రభుత్వం సంకల్పించిందని ఆయన అన్నారు.

మార్చి నెలాఖరువరకు 435 వేలమంది హరిజనులకు ఇళ్ళస్థలాలు ఇవ్వడం జరిగిందని, వచ్చే మార్చి నెలాఖరుకు హరిజనులలో 90 శాతం మందికి ఇళ్ళస్థలాలు ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు.

హరిజనులు కుటుంబ నియంత్రణను పాటించడం ఎంతో అవసరమని హెచ్చరిస్తూ, అవసరమైతే శాసనం ద్వారా దానిని అమలుపరచడం జరుగుతుందని అన్నారు.

1976-77లో హరిజనులకోసం అదనంగా 50 లక్షల రూపాయలు ఖర్చుచేసే కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నట్టు శ్రీ జెంగళరావు చెబుతూ, వాటి వివరాలను ప్రకటించారు.

"షెడ్యూలు కులాల విద్యార్థులకు ఇప్పుడు మూడు వంతుల మందికి మాత్రమే స్కాలర్ షిప్‌లు ఇస్తున్నాం. అవి ఈ సంవత్సరం నుంచి అందరికీ ఇవ్వడం జరుగుతుంది. దానికిగాను 18 లక్షల రూపాయలు అదనంగా ఖర్చులవుతుంది. షెడ్యూల్ కులాల విద్యార్థులందరికీ ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు ఇవ్వడం జరుగుతుంది. దానికి 18 లక్షల 61 వేల రూపాయలు ఖర్చవుతుంది.

షెడ్యూలు కులాల అభ్యర్థులను నియమించడం కోసం స్పెషల్ రిక్రూట్‌మెంట్ జరుగుతుంది"అని ముఖ్యమంత్రి చెప్పారు.

రిక్రూట్‌మెంట్‌నే హరిజనులకు ఈ ఏడాది లక్షమందికి రిజిలు ఇవ్వడం జరుగుతుందని, దానికోసం కోటి రూపాయలు ఖర్చు కాగలదని ఆయన చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— "మన సమాజంలో అట్టడుగున పడివున్న వారికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అమలు జరపడం ద్వారా ఎంత ముందుకు తీసుకుపోతామో, మానసికంగా కూడా అంత ముందుకుతీసుకుపోవడం మైనదేశ సాధాగ్యం ఆదారపడి వుంటుం"దని కేంద్ర హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర హరిజన మహాసభలు ప్రారంభోత్సవం చేస్తూ నేటి సాయంత్రం అన్నారు.

"అయితే కార్యక్రమాలపై అంత ఖర్చు పెట్టాము: అంత ఖర్చుపెట్టాము అంటూ అంకెలు చూపించినంత మాత్రాన ప్రయోజనం ఉండదు. మనం ఎవరికోసమైతే ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశామో వారికే వాటి ప్రయోజనాలు సరిగా అందేటట్టు చూడవలసిన భారత్వత కూడా ప్రభుత్వంపై వున్నది" అని ఆయన హెచ్చరించారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావు అధ్యక్షోపన్యాసంచేస్తూ, హరిజనుల సంక్షేమంకోసం 1976-77 సంవత్సరంలో బడ్జెట్‌లో కేటాయించిన నాలుగు కాదు రా ఆదనంగా 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టవలసిన రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోపన్యాసంచేస్తూ, ప్రధానిభరతజాతి ప్రజలకు "సంఘంలో అట్టడుగుపడివున్న వారికి పరమప్రసాదం" మన పర్యస్తూ, దాన్ని సమర్థంగా నిర్వర్తించడానికి గ్రామస్థాయి వరకు చక్కగా అమలు జరపడం మైనదే ఈ పథకాలకి ఆదారపడి వున్నదని అన్నారు.

హరిజనులు ఐ.ఎ.ఎస్, ఐ. పి. ఎస్. పరీక్షలలో హెచ్చుస్థానానికి తగిన శిక్షణ కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, దానికయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన అన్నారు.

హరిజనుల అభ్యున్నతి గురించి మొదటిసారిగా గాంధీజీ సమాజం దృష్టికి తెచ్చారని, అప్పటినుంచి హరిజనోద్ధరణం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తూనే వున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

స్వతంత్రం వచ్చిన తర్వాత రాజ్యాంగ రక్షణలో టీనికోసం ప్రత్యేక రక్షణలు కల్పించడం జరిగింది. అప్పటినుంచి హరిజన సంక్షేమం ప్రధాన్యాల దొర్యత అయిందని చెబుతూ, మొదటి నాలుగు ప్రణాళికలలో వారికై హెచ్చు మొత్తం ఖర్చుపెట్టడం జరిగిందని ఆయన అన్నారు.

అయితే, సాంఘికంగా, ఆర్థికంగా హరిజనులను ముందుకుతీసుకుపోయే కార్యక్రమాలతోపాటు హరిజనులలో మానవ విలువ పెంచే "జాతీయస్పృహ" రావాలని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

"దేశంలోని మిగతా ప్రజలందరి మధ్యనే నేను కూడా సమాజంలోని సభ్యుడిని" అనే భావం హరిజనులలో రావాలని ఆయన అన్నారు.

అస్పృశ్యతను చట్టపరమైన నేరంగా జరిగేట్టు, అంటరానితనం పాలు మూసాలకు బైయిజను విధిస్తూ చట్టాన్ని సవరించడం జరిగిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

అదేవిధంగా హరిజన సంక్షేమంకోసం కొన్ని కార్యక్రమాలను చేపట్టి, అమలుచేయగలిగినప్పుడే, హరిజనులకు సాంఘికంగా, ఆర్థికంగా, మానసికంగా లోటుపాటులు తొలగిపోతాయని, హరిజనాభ్యుదయం, జాతీయ సమైక్యతలో ఒక ముఖ్యభాగమని ఆయన అన్నారు.

సమాజంలో సమగ్రత, ఐక్యత లేక పోతే, దేశసమైక్యతకుసవుగ్రతకు ప్రమాదం చేకూరుతుందని ఆయన హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు హరిజన సంక్షేమం కోసం హాస్టళ్ళు మొదలైన వాటికోసం ప్రణాళికేతరంగా ఎంతగానో ఖర్చుపెడుతున్నాయని, కాని ప్రణాళికావరంగా వారి మీద ఎంత ఖర్చు పెట్టడం జరుగుతున్నదని అందువల్ల వారికి ఎంత ప్రయోజనం చేకూరుతున్నదనేది ఎప్పటికప్పుడు సింహావలోకనం చేసుకోవాలని శ్రీ బ్రహ్మానంద రెడ్డి సలహా చెప్పారు.

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరం నిర్వర్తించిన 140 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నది.

అయితే సమాజంలో పేదవారి పిల్లలు ముఖ్యంగా అట్టడుగున పడివున్న హరిజనుల పిల్లల్లో ఎంతమంది చదువుకుంటున్నారు. ఎంతమంది పాఠశాలలకు పోతున్నారు? అనేది జాగ్రత్తగా పరిశీలించాల్సిన విషయమని, గ్రామస్థాయి వరకు ఈ పరిశీలన జరగాలని ఆయన అన్నారు.

అదే విధంగా హరిజనులకిచ్చిన భూమిని ఎంతమంది సద్వినియోగం చేసుకుంటున్నారన్న అంశాన్ని కూడా పరిశీలించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

ప్రభుత్వం అనేక విధాలుగా ఖర్చుపెడుతున్నప్పటికి అది హరిజనులకు అందక పోతే లాభంలేదని, అందువల్ల ఈఅంశంపై ప్రభుత్వం సమీక్ష శ్రద్ధ వహించాలని ఆయన హెచ్చరించారు.

కుల, మతాలకు సంబంధించిన భేదభావం తొలగిపోయి, రాష్ట్రాభివృద్ధి సమర్థవంతమై సమాజాలు సంఘటితమయితే దేశ సమగ్రత సుస్థిరం కాగలదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు.

గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రసంగిస్తూ, హరిజనులు కలలోను, తమ పిల్లల విద్య విషయంలోను విశ్వాసం ఉంచుకోవాలని అన్నారు.

వారు స్వయంగా కావాల్సిన పనివారి, సమాజంలో ఇరువురిలో సమానమని భావించుకోవాలి అని శ్రీ సుఖాడియా అన్నారు.

రాష్ట్ర ఆర్థిక సంక్షేమ మంత్రి శ్రీ దాక్షిణ శ్రీ రామమోహన్ న్యాయతీర్పు పట్టుకుని, హరిజనులకు ఈ రోజు చరిత్రాత్మకమైన రోజని అన్నారు.

ప్రభుత్వ అధ్యక్షతలో ఇటువంటి మహాసభ జరగడం ఇదే ప్రథమమని అన్నారు.

మేయర్ గవర్నరు శ్రీఆర్. డి. భండారి, కేంద్ర మంత్రులు శ్రీ కె. రఘురామయ్య, బాబరి జాంసేవక్, జి. వెంకటస్వామి, రాష్ట్రమంత్రులు వేదికపై ఆసీనులయ్యారు.

వేదికను శ్రీ కె. శేషగిరి, తదితరులు చిత్రకారులు వేసిన చిత్రాలతో అలంకరించారు.

సంగీతం పట్లు గాడిద మక్కువ

రాజమండ్రి, ఏప్రిల్ 11— ట్రాన్సిస్టర్‌ను ఎప్పుడూ మోగిస్తూ వుంటాడు ఎందుకని తనను అడిగిన మంత్రికి ఒక కుమ్మరి అదిచేతపోతే, గాడిద తిరగడం చూసి వేస్తుందని సమాధానం చెప్పాడు.

ఉత్తరప్రదేశ్ గ్రామాభ్యుదయ శాఖ మంత్రి శ్రీ రామ్‌లీలాల్ సహోయక్ ఈ ఉదంతాన్ని ప్రత్యేకంగా తెలుపుతున్నారు. తన మాటను నిరూపించడానికి కుమ్మరి ట్రాన్సిస్టర్‌ను అపివేయగానే గాడిద తన గడ్డం మానివేసింది. ఆ కుమ్మరి తన ట్రాన్సిస్టర్‌ను మరల స్విచ్ ఆన్‌చేసి పాటలు వినిపించేటట్టు చేయగానే గాడిద తిరిగి పనిచేయటం ప్రారంభించింది.

శ్రీ సహాయక్ మొన్న ఇక్కడి సంచారజాతి సమావేశంలో ప్రసంగిస్తూ తన స్వీయ అనుభవాన్ని వివరించారు. గాడిదలు సంగీతం సంగీతాన్ని అభిమానిస్తున్నవని ఆయన తెలియజేశారు.

యు. పి. లో పలువురుకాంగ్రెస్‌లో చేరిక

అలహాబాద్, ఏప్రిల్ 11— సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ గంగాప్రసాద్, పలువురు రాష్ట్ర మాజీ మంత్రులు ఏడు వేల మంది కార్యకర్తలతోసహా తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. కాసినిబట్టులు శ్రీ శివప్రసాద్‌గుప్త కూడా ఇలా చేసిన వారిలో వున్నారు.

ఇక్కడి జరిగిన ఉమ్మడి కాంగ్రెస్ కార్యక్రమ వివరాలను మీడియావారికి రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి, యు. పి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. డి. తివారి సానిక స్వపరిపాలనశాఖ మంత్రి శ్రీమతి రాజేంద్ర కుమారి వాజ్‌పాయి కూడా హాజరయ్యారు.

వరంగల్ మంచినీటి పథకానికి సాంకేతిక అనుమతి మంజూరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 — 6.10 కోట్ల ఖర్చుతో తలపెట్టిన వరంగల్ మంచినీటి సరఫరా పథకానికి కేంద్ర ప్రణాళికా సంఘం చెందిన సంస్థ సాంకేతిక సంస్థ అనుమతి ఇచ్చింది.

హరియాణా, హర్యానా రాష్ట్రాలలో 1.41 కోట్ల ఖర్చుతో తలపెట్టిన మరి రెండు పథకాలకు కూడా ఈ సంస్థ సాంకేతికానుమతి నిచ్చింది.

జాతీయ మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాల క్రింద ఈ పథకాలకు ఈ అనుమతి లభించింది.

"దేశ ఆర్థిక రంగంలో వ్యవస్థాత్మకపు మార్పులు"

నూతన ఆర్థిక పథకం లక్ష్యమని రాష్ట్రపతి ఉద్ఘాటన

బెంగుళూరు, ఏప్రిల్ 11— ఆర్థిక రంగంలో వ్యవస్థాత్మకమైన మార్పులు తీసుకురావడమే 20 అంశాల కార్యక్రమం లక్ష్యమని రాష్ట్రపతి వి.వి.గిరి అభిప్రాయపడ్డారు.

నగరం శివార్లలోని దాసరహళ్లి వద్ద రోటి దూపాయం ఖర్చుతో నెలకొల్పిన "సాంఘిక, ఆర్థిక మార్పుల సంస్థ"ను ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఆర్థిక రంగంలో వ్యవస్థాత్మకమైన మార్పులవల్ల ప్రధానమైన సమాజవర్గాలు ఉద్భవిస్తాయని రాష్ట్రపతి ఉద్ఘాటించారు. అత్యధిక స్థితిపర్లు సాధించిన విజయాలను జట్టిగం చేయవలసిన అవసరత వుందని ఆయన అన్నారు.

ఈ లక్ష్యసాధనలో ఆర్థిక సంబంధమైన సంస్థలు ప్రముఖ పాత్ర వహించాలన్నారు.

ఈ సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ తత్వవేత్త, మాజీమంత్రి శ్రీ కె. వి. జి. ఆర్. డి. రావు.

అత్యధిక స్థితి పరిణామాలు ప్రశంగిస్తూ ప్రాథమ్యతలు, ఆదేశాలలో ప్రజాయత్నిస్థితిలో మని చేస్తున్నారని శ్రీ అహ్మద్ అన్నారు.

ఉపరాష్ట్రపతి, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాల మంత్రి పెంబా లగ్ ఆయన పాల్గొన్నారు.

నాటకకళల అభివృద్ధికి తెలుగువారి దోహదం

హైదరాబాద్ సదస్సులో వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 11 — ఆర్కిడ్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని కాలచక్ర నగర్‌లో జరుగుతున్న తెలుగు సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా ఇటీవల జరిగిన "రంగస్థల కళల"పై సదస్సులో నాటక కళ అభివృద్ధి కృషిలో ప్రధానమైన నాటక సమాజాల పాత్రను పలువురు వక్తలు ఉద్ఘాటించారు.

రాష్ట్ర సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ కె. వి. గోపాలస్వామి, శ్రీమతి టి. విశ్వనాథం, తీతా చిత్రాలు. కె. వెంకటేశ్వరరావు, ఎల్. కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగిస్తూ, ఆధునికతతో నాటకాలు, పౌరాణికాల అభివృద్ధికి, తెలుగువారు చేసిన కృషి గుర్తించారు.

వాయిదాల పద్ధతిపై టెలివిజన్ సెట్లు అమ్మకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— వాయిదాల పద్ధతిలో బ్లాక్ అండ్ వైట్ టెలివిజన్ సెట్లు అమ్మకానికి సంస్థ ఒకటి ఇక్కడ ప్రారంభమైంది. ఈ పద్ధతిలో సెట్లు 150రూపాయల వంతున నెలకు పరకు చెల్లించాలి.

కేంద్ర ప్రభుత్వం లక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేసిన టెలివిజన్ ఖరీదును 200 రూపాయల వరకు తగ్గించారు. అంతకు ముందు దాని ఖరీదు 3,480 రూపాయలు వుండేది.

మార్కెట్లో టెలివిజన్ సెట్లు 160 రకాల్లో ఖరీదుకు 7,000 వరకు వున్నవి. ప్రజలకు సరఫరా చేయడానికి సంస్థ కలిగిన ఒక ఒప్పందాన్ని బట్టి ఉత్పత్తిదారు చేయడం జరుగుతున్నదని శ్రీ రావు పేర్కొన్నారు.

హరిజనవ. మహాసభలసందర్భంగా బ్రహ్మాండమైన ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11—రాష్ట్ర హరిజన మహాసభల సందర్భంగా, నేటి సాయంత్రం కాచిగూడ చరిత్రాత్మకమైన చార్మినార్ నుంచి సంజీవయ్య నగర్ వరకు ముఖ్యమంత్రి శ్రీజంగం వెంగళరావు నాయకత్వంలో హరిజనుల ఊరేగింపు బ్రహ్మాండంగా జరిగింది.

ఏనుగులు, బాటిపెనరగా ఉంటాయి, బాటి పెనుక లక్ష్యిక దళం ముందు నడుస్తుండగా, పూలతో అలంకరించిన జీపులో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కొట్టం శ్రీరామమూర్తి, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ టి. మునిస్వామి, కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య, మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ మహేంద్రనాథ్, పలువురు హరిజన శాసనసభ్యులు, హరిజన నాయకులు ఆకర్షణగా ఊరేగింపుకు నాయకత్వం వహించారు.

నాయకుల జీపుల వెనుక సుమారు రెండు వందల లారీలలో క్రిక్కిరిసిన జనంతో ఊరేగింపు సాగింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ముఖ్యమంత్రి శ్రీజంగం వెంగళరావుల నేపథ్యలో ఆర్థిక కార్యక్రమం అమలుపట్ల హర్షం వ్యక్తంచేస్తూ వినాదాలు చేశారు.

నగర పురపాలక సంఘం, నీటి పారుదల శాఖ, వ్యవసాయ శాఖలవారి అలంకృత శకటాలు కూడా ఊరేగింపులో పాల్గొన్నాయి.

ఊరేగింపులో హాస్యనటుడు శ్రీ రాజబాబు, హరిజన నాయకులు శ్రీ వెంకటేశం, శ్రీమతి మంకమ్మ, శ్రీమతి రాజమణిదేవి, శ్రీమతి సదాలక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు.

అస్పృశ్యతను నివారించాలని, హరిజనులపై అత్యాచారాలు నిలోదించాలని కోరుతూ వ్రాసిన వినాదాల అట్టలు పట్టుకుని పలువురు ఊరేగింపులో పాల్గొన్నారు.

ఊరేగింపు మొత్తంతాహా మార్కెట్, అబిడ్స్ మీదుగా లాల్‌బహదూర్ స్టేడియంకు చేరుకునేసరికి రెండు గంటలు పట్టింది.

సూపర్ఫుపురం బందిపోటు దొంగలపై పోలీసుల దాడి

ఇన్‌స్పెక్టర్‌కు కత్తిపోటు: కానిస్టేబుల్స్‌కు గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 11— ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలలో అనేక మాదీ కేసులలో నిందితులుగా వుండి, పోలీసు కస్టడీ నుంచి పరారై తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర బందిపోటు దొంగలు ఇక్కడికు సమీపంలోని సూపర్ఫుపురం వద్ద ఎదురు దాడి

భారతీయ విద్యాభవన్, గుంటూరు.

గుంటూరు కేంద్రమునందు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మెడికల్ ఎంట్రెన్స్ శిక్షణ ఆడ్మిషన్లు 19-4-1976 క్లాసులు. 23-4-76న ప్రారంభం.

వివరములకు :
కార్యదర్శి. భారతీయ విద్యాభవన్
కలెక్టర్ బంగళారోడ్, గుంటూరు-4
ఫోన్ : నెం. 21990

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ప్రజాపనులు—రహదార్లు—భవనముల శాఖ—ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్—భద్రాచలం)

బహిరంగ వేలం ప్రకటన (మూడవ పిలుపు)
వంతెనపద్ద టోల్స్ అమ్మకము ప్రకటన 1976-77.

1976-77 సంవత్సరము అనగా 1-5-76 నుండి 31-3-77 తేదీలో అంతమగు సంవత్సరమునకు ఈ దిగువ పేర్కొనబడిన వంతెనపద్ద సుంకము వసూలు చేసుకొనుటకు హక్కును 1851 సంఖ్య భారతీయ టోల్స్ ఆక్టు 9వ సెక్షనులో సబ్ సెక్షన్ (1) ప్రకారము ఈ దిగువ పేర్కొనబడిన పట్టికలో చూపించిన ప్రదేశము నందు నిర్దేశించిన ప్రకారము బహిరంగ వేలము అసిస్టెంట్ ఇంజనీరు, రహదార్లు-భవనములు భద్రాచలం వారి కార్యాలయావరణలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు-భవనముల శాఖ భద్రాచలం వారిచే తేదీ 20-4-76 మంగళవారం ఉదయం గం. 11-00 లకు వేలము చేయబడును. ఇందుకు సంబంధించిన నిబంధనలన్నియు ఇదివరకు ఈ ఆఫీసు ద్వారా ప్రకటించిన నెంబరు A2/శబరి టోల్స్/76-77/23299 dated 25-2-76 ప్రకారము ఉండును. ఇంకను ఇతర షరతులు, నియమములు ఏమైనా, కావలసిన యెడల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు-భవనములశాఖ, భద్రాచలం వారి వద్దనుండి రుసుము రు.10-45పైసలు లెల్లించి పొందవచ్చును. ఈ షరతులు రుసుము ఏ క్రెజరీలోనైనా "882—ఏ. డ్రు. 3-00 ఒ. ఆర్. పద్దునకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్&బి, భద్రాచలం వారిచే జమకట్టవలయును. కార్యాలయము పనిచేయు దినములలో కార్యాలయము పనిచేయు వేళలయందు తేదీ 1-4-76 నుండి పొందవచ్చును.

షెడ్యూలు

వరుస నెంబరు	వంతెన పేరు	మోతుబరి సర్టిఫికెట్	వేలంవేయు తేదీ	ధరావత్తు సొమ్ము
1.	చింతూరువద్ద శబరి నదిపై వంతెన-మారేడుమిల్లి—చింతూరు రోడ్డు.	రు. 1-00 లక్ష	20-4-76	రు. 1000/-

ప్రతుత్వపు ప్రారంభ పాట సొమ్ము	వేలంవేయు స్థలము	వేలంవేయు అధికారి
7-90 లక్షలు	అసిస్టెంట్ ఇంజనీరు, రహదార్లు-భవనముల శాఖ, భద్రాచలం వారి కార్యాలయ ఆవరణలో	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు-భవనములు భద్రాచలం

(సం.) యం. ప్రకాశరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్&బి)

632/Advt/76/8-4-76

అమ్మకమునకు

దిగువ తెలియపర్చబడిన సెకండ్ హాండ్ మెహికల్ మరియు ఇతర స్క్రాప్ మెటీరియల్స్ అమ్మకమునకు లభించును.

[ట్రాక్టరు A. P. W. 118
పార్మల్ హెచ్. పబరిన్ మేక్, 1951 తయారీ, మెహికల్ కండిషన్ : ఉన్నది ఉన్న స్థితిలో.

II. స్క్రాప్ మెటీరియల్స్

1. నీడిల్ రోప్ కటింగ్ పీసెస్
2. ఓల్డు ఇత్రీ కాన్స్
3. 200 లీటర్ల కాళీ డ్రమ్ములు
4. గన్నీ రాపర్ స్క్రాప్
5. ఎలక్ట్రికల్ స్క్రాప్ (కంప్రెసు, జంగ్ ఆఫ్ కాపర్ కేబిల్సు, అల్యూమినియం వైర్లు మరియు కేబిల్సు)
6. ఆటో స్క్రాప్
7. డ్రాప్ స్క్రాప్
8. కాపర్ స్క్రాప్
9. ఐరన్ స్క్రాప్
10. అల్యూమినియం స్క్రాప్
11. లెడ్ స్క్రాప్
12. హూప్ ఐరన్
13. 20 లీటర్ల కాళీటిన్నులు
14. 50 & 25 Kgs. కార్బయిట్ కాళీ టిన్నులు
15. కాళీ వైర్ సిమెంటు టిన్నులు
16. అన్ని సైజులలో గ్లాస్ బాటిల్సు
17. 4" సైజుగల కంపెస్డ్ ఎలెక్ట్రికల్ ట్యూబులు
18. కాళీ గన్నీ సంచులు

ఆసక్తికలవారు తమ సీలువేసిన టెండర్లు ఈ నోటీసు, ప్రచురించిన తేదీనుండి పదిహేనురోజులలోగా శ్రీయం. బల్లి అబ్బాయి, సెక్రటరీ, ది ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్, వెంకటరాయపురం, పోస్టుబాక్సు నెం. 2, తణుకు—534211 - ఆంధ్రప్రదేశ్ వారికి చేరునట్లు పంపాలి. స్క్రాపు మరియు స్క్రాప్ మెటీరియల్స్ కార్యాలయము పని చేయుగంటలలో సైట్ అడ్రసులో పరిశీలించుకోవచ్చును.

వై. వి. ఆర్. కబాడీ ట్రోఫీ
శ్రీ కృష్ణ క్లబ్ కైవసం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 12— వై. వి. ఆర్. స్మారక కబడ్డీ ట్రోఫీని హైదరాబాదుకు చెందిన శ్రీ కృష్ణ క్లబ్ కైవసం చేసుకున్నది. యూత్ ఆఫ్ ఆంధ్ర గేమ్స్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇక్కడి మునిసిపల్ స్టేడియంలో జరిగిన అయిదు రోజుల పోటీలలో నిన్న సాయంత్రం ఆంధ్ర జట్టును 2-16 పాయింట్ల తేడాతో హైదరాబాదు జట్టు ఓడించింది.

కృష్ణాజిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి వసంత సంధానం విన్నర్స్‌కు, రన్నర్స్‌కు బహుమతులు అందజేశారు. హైదరాబాదు జట్టు సభ్యులు : వాసుదేవ్, జగదీశ్వర్, ఆశోక్, గోవిందరాజులు, సుదర్శన్ నాంది, పల్లెళం, బలరామ్, సత్యనారాయణ, రామదాసు, రన్నర్స్ ఆంధ్ర జట్టు సభ్యులు : బాస్కరరావు, రంగ, కోటేశ్వరరావు, యల్లమంద, ప్రసాద్, వెంకటేశ్వరరావు, హనుమంతరావు.

రిఫరీగా బాలకృష్ణ, అంపైర్‌లుగా సిద్దప్ప, సుందరరామ్, స్కోరర్‌గా వై. భగవాన్‌దాస్ వైనర్స్‌లో వ్యవహరించారు. నేటి ఉదయం జరిగిన పోటీలలో ఆంధ్ర జట్టు 11-8 తేడాతో ఐ.టి.ఐ. బెంగళూరు జట్టును, హైదరాబాద్ జట్టు 25-6 తో పశ్చిమ బెంగాల్‌ను ఓడించి వైనర్స్‌కు చేరుకున్నాయి. అలిబలి అదిలో నాలుగు రోజులే అనుకున్నప్పటికీ పలితాలు అనుకోనివిధంగా వచ్చినందున నాకౌట్ పద్ధతి పెట్టి అయిదవరోజు కూడా పోటీగింపవలని వచ్చింది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— ఈ సంవత్సరం శీతాకాలంలో ఇండియాలో న్యూజిలాండ్ క్రికెట్ జట్టు పర్యటించనున్నది. వెస్ట్ పోటీ కలక్తాలో జరిగే అవకాశం వున్నట్టు కంట్రోల్ బోర్డ్ సన్నిహితవర్గాల వల్ల తెలుస్తున్నది.

భారతీయ వైద్య విధానాలను బోధించే కాలేజీలకు సహాయం
—కేంద్ర ఉపమంత్రి శ్రీ ఇషాక్ హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఏప్రిల్ 12—భారతీయ వైద్య విధానం బోధించే కాలేజీలకు ఆర్థిక సహాయంచేయడానికి భారత ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. కె. ఎం. ఇషాక్ తెలియజేశారు.

స్థానిక ఇస్లామియా ఆరబిక్ టిబ్బి కాలేజీకి అనుబంధంగావున్న వది పడకల డాక్టర్ అబ్దుల్ హక్ యునాని ఆస్పత్రిని నిన్న ప్రారంభోత్సవం చేస్తు చేశమంతటికీ ఒకేయునాని వైద్య విధానాన్ని రూపొందించడానికి యత్నించవలసినదిగా ఆయన సూచించారు.

ఇందుకు అనుగుణంగా అదనపు సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వసహాయం అందగలదని ఆయన అన్నారు.

స్వతంత్ర ప్రతిపత్తిగల సెంట్రల్ కౌన్సిల్ హైదరాబాద్‌లో యునానీకి ఒక పరిశోధన సంస్థను నెలకొల్పినట్టు శ్రీ ఇషాక్ పేర్కొన్నారు.

ఈ పరిశోధన సంస్థకు ఏడాదికి ఏడు లక్షల రూపాయల మేరకు వ్యయంకాగల దని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం యునానీ వైద్యంలో రెండు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలను ఆలీగఢ్ ముస్లిం యూనివర్సిటీలోను, హైదరాబాదులో నిజామియా టిబ్బి కాలేజీలోను ఏర్పాటుచేసినట్టు ఆయన వెల్లడించారు.

ప్రయోగాత్మక ప్రాతిపదికపై యూనానీ కాలేజికి చెందిన పదిమంది విద్యార్థులు ఒక బృందంగా ఒక గ్రామాన్ని దత్తతచేసుకొని ఆ గ్రామాలలో రోగ చికిత్స, నిరోధక కార్యక్రమాలను అమలుజరపాలని ఉప మంత్రి సూచించారు.

విద్యావంతులు నిరాక్షరాస్యులైన దంపతులకు కుటుంబనియంత్రణ అవశ్యకత గురించి వివరించాలని ఆయన ఉద్బోధించారు.

సభకు అధ్యక్షత వహించిన రాయలసీమ అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. వి. సరసప్ప మాట్లాడుతూ వది పడకల ఆస్పత్రిని ప్రారంభించినందుకు అంజుమాన్ మేనేజిమెంటును ప్రశంసించారు.

కర్నూలులోని దామోదరం సంజీవయ్య మెమొరియల్ హోమియోపతి ఆస్పత్రిని ప్రభుత్వం త్వరలో స్వాధీనం చేసుకోవగలదని ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంలో ప్రచురించిన "హూ వీర్"ను "ఇండియన్ మెడిసిన్" డైరెక్టర్ శ్రీ నరసింహులు విడుదలచేశారు. వది పడకల ఆస్పత్రి ఈ కాలేజీకి రోడ్డుదగలదని చెబుతూ ఈ కాలేజీని త్వరలో గుర్తించగలమని హామీ నిచ్చారు.

కార్యక్రమంలో మొత్తం 17 యునానీ ఆస్పత్రులు కలవని, వాటిలో రాయలసీమ జిల్లాలో కలవని ఆయన తెలియజేశారు.

అంజుమాన్ ఇస్లామియాసంస్థ అధ్యక్షుడు సయ్యద్ వహీద్ బొకారి స్వాగతం చెబుతూ డాక్టరు అబ్దుల్ వహీద్ తన జీవితాన్ని విద్యకోసం త్యాగం చేశారని, ఈ ఆస్పత్రి కులమతాలతో నిమిత్తం లేకుండా అందరికీ సేవచేయగలదని అన్నారు.

సభా ప్రారంభంలో ఉపాధ్యక్షుడు అబ్దుల్ జబ్బార్ అంజుమాన్ సంస్థ కార్యకలాపాలను వివరించారు. ప్రిన్సిపాల్ సయ్యద్ వకీర్‌పాషా రాష్ట్రపతి సందేశాలు చదివి, వందన సమర్పణ చేశారు.

"గనులవద్దనే సూపర్‌థర్మల్ కేంద్రాలను నెలకొల్పాలి"
మధ్యప్రదేశ్ ఇంజనీర్ల సదస్సులో శ్రీ నార్ల తాతారావు సూచన

జబల్పూర్, ఏప్రిల్ 12 — గనుల వద్దనే సూపర్ థర్మల్ స్టేషన్లను నెలకొల్పవలసిన అవశ్యకత కలదని, విద్యుత్ కొరతను నివారించడానికి జాతీయ స్థాయిలో గ్రిడ్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం కలదని ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌బోర్డు చైర్మన్ డాక్టర్ నార్ల తాతారావు ఉద్ఘాటించారు.

ఆయన నిన్న ఇక్కడ మధ్యప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ బోర్డు ఇంజనీర్ల సంఘం సదస్సును ప్రారంభిస్తూ గనులకు దూరంగా థర్మల్ పవర్ స్టేషన్లను నెలకొల్పే పద్ధతికి పూర్తిగా స్వస్తి చెప్పాలని సూచించారు.

ఈ సదస్సు ఆరు రోజులపాటు కొనసాగుతుంది.

పరిశ్రమలను నెలకొల్పేవారు తమ అవసరాలకు విద్యుత్ రేట్లపై వివిధ రాష్ట్రాలలో బేరం చేయడానికి విద్యుత్ రేట్లు వైవిధ్యం దోహదం చేస్తున్నదని, దీనిని తొలగించడానికి దేశమంతటా గ్రిడ్ టారిఫ్ ఒకే విధంగా వుండవలసిన అవసరం కూడా కలదని ఆయన వక్కాణించారు.

ఇందుకై కేంద్ర ప్రభుత్వం అణు విద్యుత్ కేంద్రాలు దేశంలో ఎక్కడవున్నా విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి అయ్యే వ్యయాన్ని సరాసరి లెక్కకట్టి, యూనిట్ ధరను దేశమంతా ఒకే విధంగా నిర్ణయించ వచ్చునని కూడా శ్రీ తాతారావు సూచించారు.

ఏ పద్ధతి ప్రకారంగానైనా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును కొనుగోలుచేయడం, అవసరమైన రంగాలకు, కొరత ఏర్పడిన విద్యుత్ ఉత్పాదన యూనిట్లకు పంచిపెట్టడం అవసరమని కూడా రాష్ట్ర విద్యుత్ బోర్డు చైర్మన్ సూచించారు.

వివిధ నిత్యావసర వస్తువుల ధరలను క్రమబద్ధం చేయడం అన్నది ప్రభుత్వం జాతీయ విధానంగా నిర్ణయించడంవల్ల, విద్యుత్ శక్తి కూడా నిత్యావసరమైనందువల్ల, న్యాయమైన ధరకు విఘ్నంగా విద్యుత్‌పై వ్యాపారం జరగనివ్వరాదని, నిర్ణయించిన ధరపై సమాన పంపిణీ పద్ధతి ప్రాతిపదిక మినహా మరే విధంగాను క్రయ విక్రయాలకు అస్కారమివ్వరాదని ఆయన అన్నారు.

'ఫాసిస్టు శక్తులతో చేతులు కలిపినపార్టీలను వెలివేయాలి'
దేశ ప్రజలకు శ్రీ సంజయ్ గాంధి విజ్ఞప్తి

పిరోజాషా, ఏప్రిల్ 12—స్వాతంత్ర్యం కోసందేశం పోరాటంచేస్తున్నప్పుడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని సమర్థించిన రాజకీయపార్టీలను వెలివేయవలసిందని యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ సంజయ్ గాంధి దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆంగ్లో-సిఖ్ యుద్ధస్మారక చిహ్నాన్ని జాతికి అంకితం చేసిన అనంతరం జరిగిన సాహిది మహాసభలో ప్రసంగిస్తూ పంద సంవత్సరాల క్రితం ఇక్కడ బ్రిటిష్, సిఖ్ సైన్యాల మధ్య జరిగిన యుద్ధం గురించి ప్రస్తావించారు.

ఆ యుద్ధంలో మన సేనలు ఓడిపోవడానికి వారాక్రమం లేకపోవడంకారణం కాదని, కొందరు ద్రోహులు బ్రిటిషు ప్రభుత్వాన్ని సమర్థించారని, వారే కాంగ్రెసు పార్టీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నప్పుడు వెన్నుపోటు పొడిచారనికూడా శ్రీ సంజయ్ గాంధి ఆరోపించారు.

వారు ఫాసిస్టు శక్తులతో చేతులు కలిపారనికూడా ఆయన గర్జించారు.

ఆ శక్తులు జనసంఘం, నిషేధించబడిన ఆర్. ఎస్. ఎస్. అని కూడా శ్రీ సంజయ్ గాంధి విమర్శించారు.

ఈ శక్తులు 1967 జనరల్ ఎన్నికల తరువాత పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో సంయుక్తవర్గాలను ఏర్పాటు చేసినవనికూడా యువజన కాంగ్రెసు నాయకుడు విమర్శించారు.

ఈ స్మారక చిహ్నాన్ని నెలకొల్పడానికి పదిలక్షల రూపాయలు వ్యయమైంది.

రైతులకు హితవు

పిరోజ్‌షాహ్, ఏప్రిల్ 12—

పంచించిన పంటకు హెక్టారుకు ఇప్పటికంటే ఆరేడోళనపడేకంటే వ్యవసాయం సాధనాలు, ఇతర పనిముట్లు, దరలు సహేతుకమైన స్థాయికి తగ్గించేయవరకు ఓపిక పట్టి వుండాలని శ్రీ సంజయ్ గాంధి అన్నారు.

ఆయన ఇక్కడ రైతుల సమక్షంలో మాట్లాడుతూ రూపాయలు తక్కువ చేతులు ఎక్కువగా చూపించవలసిన సమయం అనివస్తుందని ఆయన ఉద్ఘాటించారు.

సాంఘిక సమైక్యతా సాధనకు వీలుగా గ్రామాలలోనే హరిజనవాడలు: సదస్సు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నందీపయ్య నగర్, హైదరాబాద్, ఏప్రిల్ 12—హరిజన మహాసభల సందర్భంగా నిన్న ఇక్కడ జరిగిన హరిజనుల వివేచన గృహాలు, తదితర సౌకర్యాలు ఏర్పాటుపై చర్చించిన సంఘం, సంస్థలు తమ సర్వేలలో హరిజన వాడలను సందర్శించి, వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడానికి యత్నించాలని సూచించింది.

రాష్ట్రంలో లభించే మిగులు భూములలో 50శాతం ఇరుకిపాలలోని పేదలకు ఇవ్వవలసిందిగా కూడా సంఘం ప్రభుత్వానికి సిఫారసుచేసింది. హరిజనులు అధికంగా వుండే ప్రాంతాలను డ్రెయినేజ్, విద్యుద్దీపాల వంటి సౌకర్యాలన్నింటిని, సాధ్యమయిన ప్రాంతాలలో దీక్షరించేయవలసిందిగా కూడా ఈ సంఘం సిఫారసు చేసింది.

సంఘ సంస్కరణలను గురించి చర్చించిన సదస్సు సామాజిక సమైక్యతను పెంపొందించడానికి వీలుగా హరిజన వాడలను గ్రామాలకు దూరంగాకాకుండా గ్రామాలలోనే నిర్మించవలసిందిగాను, వారి కోసం ఏర్పాటుచేసే పాఠశాలలను పోస్టళ్ళను మామూలు పాఠశాలలు, పోస్టళ్ళతో కలిపివేయవలసిందిగా సూచించింది.

భూమి సంస్కరణలను గురించి జరిగిన సదస్సులో అంటరాని సంబంధించిన భూమిలోని లోపాలను సరిదిద్దవలసిందిగా ప్రభుత్వానికి సలహాను పంపినట్లు సూచించారు. ఈ అంశం గురించి భూస్వాములు న్యాయస్థానాలనుపోయే అస్కారం వచ్చింది కాబట్టి పుంటి కూడదని వారు ఉద్ఘాటించారు.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల సవరణ

గ్రామీణ ప్రజల జీవన ధారాన్ని రాంగించడం, తత్సంబంధమైన అంశాలను చర్చించిన సదస్సు కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య, జల సంపద్వనరుల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎన్. చెంచురామారెడ్డి అధ్యక్షతవహించారు. వ్యవసాయ కార్మికులకు నిర్ణయించిన కనీస వేతనాలను సవరించవలసిందిగా ఈ సదస్సు ప్రభుత్వానికి గట్టిగా విజ్ఞప్తిచేసింది. ఈ చట్టాన్ని అమలుజరిపే యంత్రాంగం కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్లను ఇతర అధికారులను ఇవ్వవలసిందిగాను మరుమంది సభ్యులు ప్రభుత్వానికి సూచించారు. ఈ సంఘం చర్చలలో 25 మంది సభ్యులు పాల్గొన్నారు.

హరిజనులకు విద్యా సౌకర్యాలను గురించి చర్చించిన సంఘం మెట్రిక్ పాలిటెక్నికల్, సంబంధ గ్రంథాలయాలను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరే తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రయివేటు విద్యాసంస్థలు, రెసిడెన్షియల్‌స్కూల్స్‌లోనూ అన్ని విద్యాసంస్థలలోను 25 శాతం సీట్లను షెడ్యూల్డ్ తెగలకు విద్యార్థులకోసం కేటాయించవలసిందిగాకూడా ఈ సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

శ్రీ యు. ఎస్. ధేబర్, విద్యుత్‌మంత్రి శ్రీ డి. వెంగళరావు ఈ సంఘం చర్చలలో పాల్గొన్నారు.

మంత్రులు, విద్యుత్ సమస్యలలోని చాలా అంశాలపై వివాదాలు వివరణలలో ఇరువురు పోటీపడ్డారు. అట్టి వివాదాలు చేసుకొనేవారు ఉద్యోగులు, ఉపాధ్యాయులు గృహాలు స్వయం ఉపాధికి బుణాలవంటివి ఇవ్వాలని సామాజిక సమైక్యత గురించి చర్చించిన సదస్సు / ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

వ్యవసాయ కార్మికులకు కార్మిక సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగాను, కార్మికులకు పరిహారం ఇచ్చే చట్టాన్ని వ్యవసాయ కార్మికులకు కూడా వర్తింపచేయవలసిందిగాను వారికి నిర్ణయించిన కనీస వేతనాలను అమలు జరిపించడానికి ప్రతి పిర్కాకు, ప్రతి తాలూకాకు ఒక అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టరును నియమించవలసిందిగాను వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించే సంఘం సిఫారసు చేసింది.

ఉద్యోగాలు, సర్వీసు నిబంధనలను చర్చించిన సదస్సు ప్రభుత్వానికి చేసిన ముఖ్యమైన సిఫారసులలో జడ్జి—మెజిస్ట్రేట్ తరగతుల అభ్యర్థులకు ఉద్యోగాలలో ప్రమోషన్లు ఇచ్చే అంశాన్ని ప్రభుత్వమే పరిశీలించవలసిన్నది.

వ్యవసాయేతర ఆర్థిక కార్యక్రమాలను చర్చించిన సంఘం, రాష్ట్రంలోని పారిశ్రామిక సంస్థలు కార్మికులకు ఆధునిక సౌకర్యాలు కల్పించవలసిందిగా సూచించింది. ఈ సంస్థలు కార్మికుల సంక్షేమం అభివృద్ధికుంటిలో తమవంతుగా ఒక నిధిని ఏర్పరచవలసిందిగా సూచించింది.

మంత్రి రామారావు వివరణ

సంస్థల ద్వారా హరిజనులకు ఆర్థిక సహాయం అందజేసే అంశం గురించి సంఘం చర్చలను విద్యుత్ శక్తిశాఖ మంత్రి శ్రీ రామారావు ప్రారంభిస్తూ హరిజన మహాసభ లక్ష్యాలను వివరించారు.

హరిజనులలో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్వయంసమృద్ధిగా వుండేటట్టుచేయవలసిన దని ఆయన ఉద్బోధించారు.

కుటుంబ నియంత్రణకు కొత్త ప్రోత్సాహం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— ఇప్పటి వరకు డబ్బుయిస్తున్నారని కొందరుంది, నిన్న కుటుంబంగా వుంటుందని కొంతమంది కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకొంటే, ఇప్పుడు పిల్లలో పెద్దమంది టిక్కెట్టు లేకుండా సినిమాలు కార్యక్రమం చూడవచ్చునని శస్త్రచికిత్సలు చేయించుకొంటున్నారు.

తమ అభిమాన నటులను తలాంటి ఖర్చులేకుండా చూడవచ్చునని యిప్పటికి 60 మంది పైగా కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. ఇంకా ఎక్కువమంది చేయించుకోడానికి సిద్ధంగా వున్నారు.

ఇక్కడి అంబేద్కర్ స్టేడియంలో జరిగే సినిమా, రథాలపై ప్రదర్శనలలో సేవ్యగాయకులలో సహా పందలాది హిందీ ఘనచిత్ర నటీ, నటులు పాల్గొంటారని భావిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి ఏడు లక్షల రూపాయలకు పైగా ఆదాయం వస్తుందని కార్యక్రమం నిర్వాహకులు భావించినందున, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నవారికి ఉచిత ప్రదేశాలు కల్పించాలని నిర్ణయించారు.

రెండవ ఇన్నింగ్స్‌లో భారత జట్టుచే వికెట్ నష్టానికి 134

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ఏప్రిల్ 12— వెస్టిండీస్ జట్టులో ఇక్కడ జరుగుతున్న మూడవ టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో భారత జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 134 పరుగులు చేసింది.

అంతకుముందు వెస్టిండీస్ 6 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసి రెండవ ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన తరువాత ఇండియా విజయం సాధించడానికి 8 గంటల 55 నిముషాల వ్యవధిలో 403 పరుగులు చేయవలసి వుంది.

గవాస్కర్ అద్భుతంగా బ్యాట్ చేశాడు. 86 పరుగులతో నాటౌట్‌గా మిగిలాడు.

కాస్మాటి విజయానికి దగ్గరలో ఇండియా విజయం సాధించడానికి 269 పరుగులు చేయవలసి వుంది, అయితే నేడు రోజంతా మిగిలి వుంది. వివరి గంటలో వెస్టిండీస్ జట్టు 20 ఓవర్లకు పిచ్చి చేయాలి.

గవాస్కర్ 86 పరుగులు, సుహేంద్ర అమర్‌నాథ్ 14 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

గెయిన్స్‌బరో అవుటయిన బాలింగ్‌లో కాలిచరణ్ బ్యాట్‌చేయగా 28 పరుగులకు అవుటయ్యాడు.

రామనాథపురం జిల్లా గ్రామంలో గుప్తనిధుల పట్టివేత

మదురై, ఏప్రిల్ 12 — రామనాథపురం జిల్లాలో నిన్న ఆదివారం మొత్తం ఐదిని మరొక చోటలో 1.06 లక్షల రూపాయల విలువగల బంగారపు నిల్వలను స్వాధీనం చేసుకొన్నారు.

ఇక్కడకు సుమారు 25 కి.మీ దూరంలో వున్న తయనపెట్టి గ్రామంలో ఈ సోదాలు జరిపి 2130.00 గ్రాముల బంగారం, అభరణాలు స్వాధీనం చేసుకొన్నారు.

చెన్నపట్నంలో సెంట్రల్ ఎక్సైజు అధికారులు బంగారంకోసం జరుపుతున్న సోదాలలో దీనిలో మొత్తం 38 లక్షల రూపాయల విలువగల బంగారపు నాణెములు అభరణాలు దొరికాయి.

వాణిజ్య, పారిశ్రామిక భూములకు మినహాయింపు
కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 12—పరిశ్రమలకు, వాణిజ్యానికి సంబంధించిన భూములను పట్టణాల గరిష్ఠ భూపరిమితి చట్టం పరిధినుంచి, మినహాయించవలసిన అవశ్యకతను వివరిస్తూ, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య ప్రతినిధివర్గం కేంద్ర గృహనిర్మాణాలు, పార్లమెంటరీ వ్యవహారాలశాఖమంత్రి శ్రీ రొట్టె రమణయ్యకు మొన్న వినతిపత్రాన్ని సమర్పించింది.

వినతిపత్రాన్ని సమర్పించిన ప్రతినిధివర్గంలో సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జి. మంగీలాల్‌సురానా, ఉపాధ్యక్షుడు శ్రీ యం. హరిశ్చంద్రప్రసాద్, పూర్వం అధ్యక్షులు శ్రీ వి. ఎల్. భండారి, శ్రీ ఇనార్మీలాల్‌గుప్త, సభ్యులు శ్రీ హరికృష్ణమాలాని, శ్రీ ఎ. కృష్ణమూర్తి వున్నారు.

పరిశ్రమలకు అనేక విషయాలకు సంబంధించి మామి అవసరం ఎంతైనా వున్నదని వినతి పత్రంలో పేర్కొన్నారు.

వాణిజ్యం విషయంలో కూడా గిడ్డంగులు, సరకుల లోడింగ్, అన్ లోడింగ్ కోసం వాహనాలు నిలపడం, షో రూములు మొదలైన అనేక ప్రయోజనాలకుగాను మామి అవసరం ఎంతైనా వున్నదని కూడా మీ వినతి పత్రంలో పేర్కొన్నారు.

ప్రతినిధివర్గం చేసిన సూచనలను శ్రీ రమణయ్య శ్రద్ధగా విన్నారని, పట్టణ భూముల గరిష్ఠ పరిమితి చట్టం రూపొందించడంలో ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రయోజనాలను గురించి అయన ప్రతినిధివర్గానికి వివరించారని వాణిజ్య మండలి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

పరిశ్రమలకు, వాణిజ్యానికి పట్టణ పరిధిలను కల్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం కాదని, ప్రతినిధివర్గం చేసిన సూచనలను పరిశీలించి వారికి అవసరమైన భూమతిని కల్పించే విధానాన్ని సాధ్యమైనంతలో పరిశీలించడం జరుగుతుందని శ్రీ రమణయ్య ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

మూసీ ప్రాజెక్టుకు తాపోచంపాడు నీరు

సూర్యాపేటలో మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సూర్యాపేట, ఏప్రిల్ 12 — మూసీ ప్రాజెక్టుకు, సూర్యాపేట తాలూకాలోని ఇతర ప్రాంతాలకు తాపోచంపాడు నీటిని మళ్ళించడానికి సూర్యాపేటలో సర్వేపని త్వరితగతిన అమలుపరచ ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర ఎత్తైన శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఇటీవల విలేకరులకు తెలియజేశారు. విజయవాడ వెడుతూ సూర్యాపేటలో మంత్రి కొద్దిసేపు ఆగారు. రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి శ్రీ తనమోలు వెంకటరావుకూడా వున్నారు. సర్వేఅనీమను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి, ఎత్తైన శాఖ మంత్రికి మూసీ ఆయకట్టుదారుల పక్షాన అధ్యక్షులు శ్రీ జి. విద్యాసాగరరెడ్డి తన కృతజ్ఞతలు తెలియజేశారు.

పంటలకు అవసరమయిన నీటిని అందివ్వడానికి నాగార్జునసాగర్ ఎడమకాల్వకు ఏప్రిల్ ఎనిమిదవ తేదీ వరకు నీటిని వదలడం జరుగుతుంది. కుడికాల్వకు ఏప్రిల్ 15 వ తేదీ వరకు నీటిని వదలడం జరుగుతుందని మంత్రి శ్రీ వెంకటరావు తెలియజేశారు. ముఖ్యమైన రోడ్లను బాగుచెయ్యడానికి పనులు కల్పించవలసిందిగా శాసనసభ్యులు శ్రీ వేంకటనరసయ్య, శ్రీ ఎడ్ల గోవయ్య రోడ్లు, భవనాల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అధికారులు, అనధికారులు, మంత్రులకు స్వాగతం చెప్పారు.

సూర్యాపేటలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మందలి వెంకటకృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల సిబ్బందితోను, విద్యార్థులతోను అయన తన్నులు జరిపారు. విద్యార్థులలో వున్న విద్యాప్రమాణాల విషయంలో మంత్రి శ్రీ కృష్ణారావు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. పాఠశాల ఆవరణలో వున్న లిక్కర్ షాపును మూసివేయించవలసిందిగా హెడ్ మాస్టరుకు మంత్రి ఆదేశించారు.

"బేబీ బాయిలర్స్"

బాష్పాహక పారిశ్రామిక వేత్తలకు చీఫ్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 12— అయిదు గ్యాలన్లకన్న తక్కువ పరిమాణం కలిగినటువంటి బాయిలర్స్ చట్టం క్రింద అనిరావని చెప్పి ప్రస్తుతం పెక్కు కంపెనీలు "బేబీ బాయిలర్స్" అనిచెప్పే వాటిని పెక్కుమంది తయారు చేస్తున్నారని బాయిలర్స్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ మీస్ తెలియజేశారు.

అమాయకులైన బాష్పాహక పారిశ్రామిక వేత్తలను, ఇంజనీర్లను కూడా వారు మోసం చేస్తున్నారని. అని ఎక్కువ పరిమాణం గలవని అయితే బాయిలర్స్ నిబంధనలకు అనుగుణంగా లేవని అయిన తెలియజేశారు. అటువంటి బాయిలర్లను రిజిస్టరు చేయడం గాని వని తెలియడానికి అనుమతించడంగాని జరిగదని అయిన స్పష్టం చేశారు

అందువల్ల అటువంటి బాయిలర్లను కొనుగోలుచేసే ముందు బాష్పాహక పారిశ్రామిక వేత్తలు అందుకు సంబంధించిన అధికారులను సంప్రదించిన వలసి వుంటుంది. "బేబీ బాయిలర్స్" అని చెప్పేవాటిని ఇంతకుముందే కొనివుంటే, తదుపరి రోజులలో ఇదు కొనకుండా నివారించడానికి అవసరమైన సలహాలు బాయిలర్స్ శాఖాధికారులను కలుసుకోవలసివుంటుందని అయిన చెప్పారు.

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం బడ్జెట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12— శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం 1976.77 బడ్జెట్ అంచనాలను ఇటీవల జరిగిన ట్రస్టుబోర్డు సమావేశంలో ఆమోదించారు. ఈ బడ్జెట్‌ను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ జి. టి. రాయుడు ప్రతిపాదించారు.

1976–77 లో ఆదాయం 15 లక్షల 50 వేల 670 రూపాయలు. ఇందులో అడ్వాన్సులుగా ఇచ్చిన 50 వేల రూపాయలు తిరిగి వసూలు చేసుకొనడం. 2 50 వేల రూపాయలపై వడ్డీ 165 వేల పెట్టుబడుల అమ్మకం, తిరుమల – తిరుపతి దేవస్థానంనుంచి అయిదు లక్షల బుణం. పిక్చర్ డిపాజిట్లను లక్షకు పెంచడం. ఇతరాదాయాలు మిగతా నిధులు 04 వేల 600 రూపాయలు.

ఈ బడ్జెట్‌లో కొన్ని ప్రధాన రేటాయింపులు : 1. దాదాపు అర్చకులకు వడ్డీ చెల్లింపు మరమ్మతులు 28 వేలు (2) శ్రీ మల్లికార్జునేశ్వర దేవాలయం (హరి నిర్మాణానికి 21 వేల 250. (3) శ్రీ మల్లికార్జునేశ్వరస్వామి దేవాలయం ప్రవేశగోపురం మరమ్మత్తులు 22 వేల 400. (4) శ్రీ మల్లికార్జునేశ్వరస్వామి వాహనం మరమ్మత్తు 19 100 (5) ఎగ్జిక్యూటివ్ అధికారుల క్వార్టర్లు నిర్మాణానికి 41 వేలు (6) శ్రీ కాళీ విశ్వనాథస్వామి దేవాలయం గోపురం మరమ్మత్తు 17 600 (7) మొండిగోపురం (శివయ్య గోపురం) నిర్మాణానికి 15 వేలు. (8) అతిథి భవనంపై మెడల అంతస్తు నిర్మాణానికి 10 వేలు (9) యాత్రికుల షెడ్డు. కారు పార్కింగ్ షెడ్ నిర్మాణానికి 30 వేలు (10) నిత్యకాలగాలిగోపురంపై బోలుకి నిర్మాణానికి 10 వేలు. (11) అడిటోరియం హాలు నిర్మాణానికి 40 వేలు. (12) శ్రీమతి కనకేశ్వరస్వామి దేవాలయం కనిపస్లాబ్ పారింగకు 29 వేల 100 రూపాయలు. శ్రీ వీరభద్రస్వామి దేవాలయం నిర్మాణానికి 20 వేలు.

శ్రీకాళహస్తిశ్వరస్వామి దేవస్థానం బ్యూహక ప్రణాళిక క్రింద ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు ప్రారంభించడం ఇదే ప్రథమం

హైదరాబాదు నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ

హైదరాబాద్, ఏప్రిల్ 12— అంబనగరాలలోని ఎయిడెడ్ గ్రంథాలయాలు గ్రాంట్లకోసం ఎంపీ దరఖాస్తులు వచ్చేనెల ఒకటవ తేదీలోగా నగర కేంద్ర గ్రంథాలయానికి తీసుకుని నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఇటీవల ప్రకటించారు

సరిగ్గాయిన వివరాలతో దరఖాస్తులు పెట్టినవారికి 1976–77 సంవత్సరానికి ఈగ్రాంట్లు ప్రమాణపరంగా గ్రంథాలయ సంస్థద్వారా కేటాయిస్తారు వెలిసుకుని కార్యాలయంనుంచి చేసే పేకలలో ఎప్పుడైనా దరఖాస్తులను అందజేయవచ్చు.

ఇనాం భూముల పట్టాల స్థిరీకరణ

హుజూరునగరు తాలూకా రైతుల అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, ఏప్రిల్ 12— ఇనాం భూములకు 1947 లో ఇచ్చిన రైతువారీ పట్టాలను స్థిరీకరించవలసిన, ఇనాందార్లకు అవసరమైన నష్టపరిహారాన్ని ప్రభుత్వమే భరించవలసిన ఇటీవల నల్లగొండ జిల్లా హుజూరునగరిలో జరిగిన తాలూకా ఇనాం కౌలుగోలు దార్ల మహాసభలో విజ్ఞప్తిచేశారు.

దాదాపు 15–20 ఎండ్ల క్రితం క్రయ–విక్రయాలు జరిగి, అనేక క్రమబద్ధం పర్చిన రైతాంగాన్ని భూములనుంచి తొలిగించవలసిన, నేడు చిన పద్ధతినాదాలు సాంఘిక విప్లవం చేకూర్చవలసిన, తా నవిక పరిస్థితిని గమనం లోకి తీసికొనవలసిన, ఈ రైతులలో సుమారు 90 మంది విద్య పేదలేనని వీరు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుంచి భూపంపిణీ మైన వ్యవహారంలో ప్రభుత్వం అవలంబించిన విధానాలనే కొనసాగించవలసిన ప్రభుత్వాన్ని వారు అభ్యర్థించారు.

ఆ భూములనే నమ్ముకున్న రైతాంగానికి న్యాయం చేకూర్చవలసిన కూడా వీరు కోరారు.

సభకు శ్రీ చింతకుంట్ల వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

సభలో పాల్గొన్న సుమారు అయిదు వందల మంది నేరుగా వెళ్ళి తహసిల్దారుకు ఈ మేరకు వినతి పత్రాన్ని అందచేశారు.

సభలో సర్వశ్రీ కె. ఓంకారం, కె. వి. రెడ్డి, చింతలపూడి రాములు, పళ్ళ రాంరెడ్డి, కోట నారాయణ, యోగానందం, చిట్యాలగోపిరెడ్డి ప్రసంగించారు.

పిల్లలకు వైద్యం

హుజూరునగరు, ఏప్రిల్ 12— నల్లగొండ జిల్లా హుజూరునగరులో లయన్స్ క్లబ్బు ఆధ్వర్యాన డి.టి ఇంజక్షనను అరు నుంచి 12 సంవత్సరాలలోపు పిల్లలకు ఇటీవల ఉచితంగా ఇచ్చారు.

కార్యక్రమంలో డాక్టరు రాధాకృష్ణమూర్తి, డాక్టరు కృష్ణమాచార్యులు ప్రముఖప్రాత వహించారు రాబ్బ అధ్యక్షులు శ్రీ ఎం. ఎం. నరసింహారావు ఇందుకు శ్రద్ధవహించారు. ఉపాధ్యక్షులు శ్రీ కె. వి. రెడ్డి పాల్గొన్నారు.

జనవరికి ముందే ఉత్పత్తి ప్రారంభించిన సంస్థకు పారిశ్రామిక శాఖ సలహా

("హైదరాబాద్, ఏప్రిల్ 12— గత ఆరవ 1వ తేదీకి ముందే ఉత్పత్తి ప్రారంభించిన పారిశ్రామిక యూనిట్లు పారిశ్రామిక ప్రోత్సాహక పథకం క్రింద అర్హత సర్టిఫికెట్ పొందడానికి మార్చి 9వ తేదీ మంది మూడునెలల లోపల పరిశ్రమల శాఖ డైరెక్టరేట్‌లో తమపేరు నమోదు చేయించుకోవాలని పరిశ్రమలశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అందువల్ల అటువంటి పారిశ్రామిక సంస్థలు యజమానులు అయిన జిల్లాలకు చెందిన డిప్యూటీ డైరెక్టరు, డిప్యూటీ డెవలప్‌మెంట్ ఆఫీసరుకు తమపేరు నమోదు చేయించుకోవాలని పరిశ్రమలశాఖ సలహా యిచ్చింది

వ్యవసాయ కార్మికులతో జిల్లా స్థాయి మహాసభలు

—పరంగల్లులో మంత్రి శ్రీ అంజయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వరంగల్లు, ఏప్రిల్ 12— స్థానిక ఆకారపు కోటలో వరంగల్లు జిల్లా దళిత జాతీయ సంఘం వారు ఇటీవల ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటూ ఆహారధాన్యాల ధరలు తగ్గిన ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనిష్ఠ వేతనాన్ని ఇవే రామ అధికంగా నష్టపోతారని భూస్వాములు. కామందులు బాధిస్తున్నారని ఎరుపులు, డీజెల్ అయిల్ ధరలు పెరిగినప్పుడు, కరెంటు మోటార్లకు విద్యుత్తు సరఫరా యూనిట్ రేట్ పెరిగినప్పుడు కమ్మనాకులుండా ఊరుకుండి, కష్టపడి పనిచేసే వ్యవసాయ కార్మికునికి న్యాయం చేకూర్చడానికి ప్రభుత్వం నిర్ణయించినపుడు సహకరించడానికి వారు సిద్ధంగా లేరని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు నిర్ణయించిన కనిష్ఠ వేతనాలు తక్కువగా వున్నాయని అన్నారు.

వ్యవసాయ కార్మికుల కనిష్ఠ వేతనాలు పక్రమంగా అమలుజరిగేట్లు చూడడానికి ఇ.డి.ఓ.లకు ఇ.డి.ఓ.లకు ఆదేశాలు ఇచ్చామని ఈ విషయంలో పొరపాట్లు జరిగితే అయా అధికారులే బాధ్యత వహించవలసివుంటుందని శ్రీ అంజయ్య హెచ్చరించారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలను చర్చించడానికి మహబూబ్‌నగర్‌లో ఇటీవల పెద్దఎత్తున జిల్లా స్థాయి వ్యవసాయ కార్మికుల మహాసభను నిర్వహించారని, అదేవిధంగా అన్ని జిల్లాలలో వ్యవసాయ కార్మికుల మహాసభలను నిర్వహించడానికి వారు సమాయత్తం కావలెనని, సంఘటితం కావలెనని మంత్రి అంజయ్య సూచించారు.

శాసనసభ్యులు శ్రీ పి. ఉమారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. వరంగల్లు జిల్లా దళితజాతుల సంఘం అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ మేకల వీరయ్య తొలుత స్వాగతం పలికారు.

సమస్యలు సమ్మెతో కాక సంప్రదింపులతో పరిష్కారం అవుతాయని తాను భావిస్తున్నానని మాజీ శాసనసభ్యులు డాక్టరు టి. ఎస్. మూర్తి వక్కాణించారు.

అఖిలభారత మిల్లు వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంటు శ్రీ పి. సుందరరాజ నాయుడు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులలో ఐక్యత కొరవడడం వల్ల భూస్వాములు అడుగు కొనవారగుతున్నారని అన్నారు.

శ్రీ టి. అమ్మయ్య కూడా మాట్లాడిన సభకు జిల్లా దళిత జాతుల సంఘం కన్వీనర్ శ్రీ మల్లేశం వందన సమర్పణం చేశారు.

బీడీ కార్మికుల సభ

వరంగల్లు స్టేషన్ రోడ్డులోని కాశీవిశ్వేశ్వరాలయం ఆవరణలో బీడీ ఫ్యాక్టరీ కార్మికులు ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటూ కార్మికులకు కనిష్ఠ కూలి విషయంలో ప్రభుత్వం అదేశాలను పాటించని ఆయా బీడీ ఫ్యాక్టరీల యజమానులపట్ల తక్షణమే చర్యలను తీసికోవలసినదిగా కార్మిక శాఖ డిప్యూటి కమిషనరుకు ఆదేశాలను జారీచేయగల మని హెచ్చరించారు.

మాజీ శాసనసభ్యులు, యూనియన్ అధ్యక్షులు డాక్టర్ టి. ఎస్ మూర్తి మంత్రి శ్రీ అంజయ్యకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

శాసనసభ్యులు శ్రీ పి పిర్మారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ పి. ఉమారెడ్డి, జిలాపరిషత్తు అధ్యక్షులు శ్రీ బీరవోలు జనార్దన రెడ్డి సభలో పాల్గొన్నారు. శ్రీపి. సుందరరాజ నాయుడు మాట్లాడిన సిఐటియూనియన్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ ఇప్పకాయల రాజయ్య వందన సమర్పణం చేశారు.

శ్రీకాకుళంలో 96.1 శాతం మేరకు పన్నుల వసూళ్ళు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 12— శ్రీకాకుళం పట్టణంలో 1975.76 లో 96.1 శాతం మేరకు పన్నులు వసూళ్ళు చేశామని, ఇది ఒక రికార్డు అని మున్సిపల్ కమిషనర్ శ్రీ డి. వి. రామానాయుడు చెప్పారు.

ప్రదానమైన రోడ్ల అభివృద్ధిని పూర్తిగా తొలగించివేయకూడా అయన చెప్పారు. రామ్మల వీధి హరిజనవాడ లోని రోడ్లకోసం 27 రోడ్లను నిర్మాణం చేసినట్లు అయన తెలియజేశారు.

మునిసిపాలిటీ 1.40 లక్షలతో కొత్త తదవలను నిర్మిస్తున్నట్లుకూడా అయన తెలియజేశారు పేవింగ్ రోడ్ల నిర్మాణం. కొత్త పాయింట్ల నిర్మాణం జరుగుతున్నట్టు కమిషనర్ వివరించారు.

త్రిపురారంలో రైతుజనోత్సవం

మిర్యాలగూడెం, ఏప్రిల్ 12— నల్లగొండజిల్లా త్రిపురారం రైతులు సూర్యాతం ఎదుపులను దాడి, యాజమాన్య పద్ధతులను అవలంభించి మంచి పంటలు పండిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఇటీవల ఇక్కడకు వచ్చిన పుడు త్రిపురారంలో జరిగిన రైతు జనోత్సవాన్ని ప్రారంభిస్తూ వివరించారు.

మద్రాసు ఫెర్టిలైజర్స్‌వారు త్రిపురారంలో 'రైతు సహాయ గ్రామ పథకం' విజయవంతం అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ రైతుజనోత్సవానికి కంపెనీ మార్కెటింగ్ మేనేజరు శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ కనకరాజారావు, స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సభలో మేనేజరు శ్రీ రత్నాకరరావు, షాలిమార్ ఫెర్టిలైజర్ మేనేజరు శ్రీ రాధాకృష్ణన్ సభలో ప్రసంగించారు. రిజిస్ట్రేటివ్ శ్రీ జి కృష్ణయ్య వందన సమర్పణం చేశారు.

కాలేజి రజతోత్సవాలు

అమలాపురం, ఏప్రిల్ 12— వచ్చే నెల 26న ఇక్కడ జరిగే నాలుగవ కొనసీమ కాలేజి రజతోత్సవాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విద్యా, ఆర్థిక, సమాచార శాఖల మంత్రులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు, శ్రీసిదిరెడ్డి రాజారెడ్డి పెక్కుమంది అధికారులు, అధికారులు పాల్గొంటారని కాలేజి పాలక సంఘ అధ్యక్షుడు శ్రీ నడింపల్లి రామచంద్రరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

వాల్తేర్ రైలు స్టేషన్‌లో క్రాస్ ప్లాట్‌ఫారం:

రాష్ట్ర ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

కాకినాడ, ఏప్రిల్ 12— మద్రాసు సెంట్రల్, హౌరాస్టేషన్లలో వున్నమాదిరి ఒక "క్రాస్ ప్లాట్‌ఫారం"ను దక్షిణ మధ్యరైల్వే, అగ్నేయ రైల్వేలకు చెర్మినస్‌గావున్న వాల్తేరు స్టేషన్‌లో నిర్మించాలని కోరుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్ర మాజీ విద్యామంత్రి డాక్టరు ఎం. వి. కృష్ణారావు ఇటీవల ఇక్కడి రైల్వే మిల్డ్సుహోటల్‌లో జరిగిన రాష్ట్ర ప్రయాణీకుల సంఘ కార్యవర్గ సమావేశంలో ఒక తీర్మానం ప్రతిపాదించగా, దానిని సమావేశ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

డాక్టరు కృష్ణారావు తీర్మానంలో ఈ క్రాస్ ప్లాట్ ఫారం నిర్మాణం వల్ల దుగ్గిరాలతో బాధపడే రైలు ప్రయాణీకులు స్టేషన్‌లో ప్లాట్‌ఫారములను దాటడానికి రైలు బ్రిడ్జిలను ఎక్కి దిగవలసిన అవసరం లేకుండా పోతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సమావేశానికి సంఘ అధ్యక్షుడు, సర్వశ్రీ రాయు పెద్దిరెడ్డి సంస్థ మేనేజరు శ్రీ ఎం. అమ్మన్న, మధ్య ఆధ్యక్షత వహిస్తూ గంటలో దక్షిణమధ్య రైల్వే పాటించిన ప్రగతిగురించి ప్రసంగించి రానున్న సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి పనులను సాధించవలసిన అవసరమని ప్రయాణీకుల సంఘం అనుకున్నదని అన్నారు.

వాల్తేర్–న్యూఢిల్లీ సమతా ఎక్స్‌ప్రెస్, వాల్తేర్–మధ్యప్రదేశ్ మధ్య వారానికొకటి ఎక్స్‌ప్రెస్ రైలు

మిమిక్రీ పోటీ ప్రదర్శన ఈనెల 19 సాయంత్రం 5.00 గంటలకు విజయవాడ నగరంగ (ఛేంబర్ ప్రదర్శన) స్థలంలో జరుగుతుంది. సంగీత పర్యవేక్షణ శ్రీ యమ్. యస్. విశ్వనాథం. గాయకులు శ్రీ యస్. పి. బాలసుబ్రహ్మణ్యం అండ్ పార్టీ ముఖ్యఅతిథులుగా పాల్గొంటారు. పోటీదారులకు ప్రాథమిక ఎన్నికలు 19.4.76 తేదీన 10.30 గంటలకు విజయవాడ మొగల్రాజపురం మధు గార్డెన్స్‌లో జరుగుతాయి.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor , Narla Venkateswara Rao. Resident Editor Nandury Ramamohana Rao.

ఆకాశవాణి

బుధవారం, ఏప్రిల్ 14

విజయవాడ

ఉ॥ 7-30 వార్తావ్యాఖ్య : ఆర్.వి.బి. శర్మ 8-30 కోటిపల్లి ప్రభాకరరావు : గానం. మ॥ 11-45 చిత్రగీతి సా॥ 5-45 లలిత సంగీతం : ఎం.వి. నాగరాజు.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 8-30 మంత్రి పనిచ : గానం. మ॥ 12-05 ప్రపంచం సీతారాం : వేణువు 1-00 చిత్రగీతి 1-30 హనుమకొండ, అఖిల భారత మహిళాసభ సభ్యులు నిర్వహించు కరంద కార్యక్రమం సా॥ 7-15 పెద్దపేర్వపు వెలుగులు డాక్టరు జె. వెంకటేశ్వర్లు 8-00 మీరు కోరిన పాటలు 9-45 విజ్ఞాన,సాంకేతిక శాస్త్రాలు-సంచికా కార్యక్రమం.

హైదరాబాద్ - బి

సా॥ 8-35 ప్రాదేశిక సంగీత : సుమన్ హేమాద్రి బృందం 9-00 దీపారి నాగ్ : గానం. యువవాణి : ఉ॥ 7-05 మహేష్‌బాబు : తబ్లా 7-20 విశ్వవిద్యాలయం విద్యార్థులకు సా॥ 6-10 ఆర్. రాజలక్ష్మి : గానం.

విశాఖపట్టణం

మ॥ 1-05 ఇవటూరి విజయేశ్వరరావు వయొలిన్ సా॥ 5-45 ఎం. డి. రామనాథన్ : గానం 8-00 "హరిజనోద్ధరణ" డాక్టరు అంబేద్కర్ పాత్ర ఎస్. సుందరరావు ప్రసంగం 8-15 రాగంహరి.

కడప

ఉ॥ 6-40 సుభాషితాలు : ఆచార్య జీ.రెడ్డి, చెన్నారెడ్డి 7-30 డి. పాండురంగరాజు : గానం 8-30 చిత్రమంజరి మ॥ 12-05 చిత్రలహరి 1-00 ఓలేటి వెంకటేశ్వర్లు : గానం సా॥ 5-45 కన్నడ, బెంగాలీ, ఉర్దూ, గుజరాతీ భాషలలో పాటలు 8-00 అభిరుచి.

మద్రాసు - ఎ

ఉ॥ 8-20 వైరమంగళం ఎస్. లక్ష్మీ నారాయణ : గానం మ॥ 12-02 ఎస్. డి. శ్రీధరన్ : వయొలిన్ 1-30 పి.వి. జయరామన్ : గానం, సా॥ 8-00 జానపద సంగీతోత్సవం.

మద్రాసు - బి

ఉ॥ 7-25 శారదా రామచంద్రన్: గానం మ॥ 12-40 పాశ్చాత్య సంగీతం సా॥ 8-15 ఎం. ఎస్. గోపాలకృష్ణన్ : వయొలిన్ 8-33 బిన్నిల్లాజాన్ బృందం 9-30 నాటిక 10-00 పాశ్చాత్యసంగీతం.

యు.పి.గ్రామంలో నరబలి

బస్తీ, ఏప్రిల్ 12—ఉత్తరప్రదేశ్ బస్తీ జిల్లా మాషిర్ గ్రామంలో నరబలి జరిగినట్టు అనుమానిస్తున్నారు. - పది సంవత్సరాల బాలుని ఖండిత శిరస్సు పోలీసులు కనుగొన్నారు. ఆనవాళ్లు పూలమాల చుట్టి వున్నది. ఆ స్థలంలో పూలు, బియ్యం, ధాన్యం, అర్చనకు వినియోగించే తదితర పూజా ద్రవ్యాలుకూడా స్వాధీనపరచుకొన్నారు.

దర్యాప్తు జరుగుతున్నది. ఇంకా ఎవరిని అరెస్టు చేయలేదు.

పంజాబు గవర్నరుగా గౌరవ ఛీఫ్‌గా నియమితులైన వైద్య వాచస్పతి, కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ. వీరు జలంధర్‌లోని కల్ప పార్మసీ స్థాపకులు, నవరత్నకల్ప అనే ప్రసిద్ధ ఔషధాన్ని తయారు చేసిన వారు

నమ్మకమైన
పాతబియ్యం
పరిశుభ్రముగా బాగుచేయబడినవి
శ్రీవిజయరైస్ కంపెనీ
లో - లభించును
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్:73704.
ఫోన్ చేసినవెంటనే, స్వల్పభార్జీలతో హోమ్, డెలివరీ చేయబడును.

మరియు
శ్రీ విజయలక్ష్మి రైస్‌స్టోర్స్
కృష్ణలంక, విజయవాడ-2.
ఫోను : 61589

పిల్లలు త్వరితంగా శక్తి ఖర్చు చేసేసుకుంటారు...



గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!
అలసట తదనంతర తదనంతరం దృష్టిని కేంద్రీకరించేందుకు కావలసిన కొత్త శక్తి కలిగి గంటేలా పిల్లలకు నిముషాల్లో ఆనందాన్ని సమకూరుస్తుంది గ్లాక్సోస్-డి. తురికరమైన గ్లాక్సోస్-డిని వళ్ళ తనంలో చేరా దానంతరం దానినే తీసుకోవడం, నిముషాల్లో మీకు తిరిగి శక్తిని సమకూరుస్తుంది.
శరీరాన్ని నిముషాల్లో శక్తివంతం చేస్తుంది
గ్లాక్సోస్-డి® గ్లాక్సోవారి వస్తువు

మీ మోటార్లు ఆగిపోకుండా రక్షించుకోండి.
ఎమ్ఇఐ స్టార్టర్లు
వాటిని ఎంతో బాగా రక్షిస్తాయి
మీ మోటార్లు కాలిపోయి వృథా ఖర్చు కాకుండానూ, కాలిపోవడం వలన ఆగిపోకుండా వుండేందుకు యుంబిలికల్ డైరెక్ట్-ఆన్-లైన్ స్టార్టర్లు లైట్ డిఎల్ఎసిపి అమర్చుకోండి. యుంబిలికల్ స్టార్టర్లు అనవసరమైన రిపేర్లకయే ఖర్చు, కాలయాపన నివారిస్తుంది. మీ ఎంపీలు, ఇంజన్లు, పేషీలు మిక్కువలసిన రీతిలో అనుకూలం పనిచేసేందుకు తోడ్పడతాయి.
గ్యారంటీ కార్డుతో లభించే అసలైన యుంబిలికల్ స్టార్టర్లు మాత్రమే కొనాలని అడగండి. నకిలీ నమూనాలు మాత్రం కొనకండి.
తయారుచేయువారు:
ది మైసూర్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ లి.
బెంగుళూరు.
అమ్మకం కలిగిన సంస్థలు:
TATA ఇంజినీరింగ్ కార్పొరేషన్ ప్రై. లి.
173, 2వ అంతస్తు, ఫతేమైదాన్,
నార్త్ రోడ్, హైదరాబాద్ 500 004
(ఆం.ప్ర.)
సహకార కార్యాలయాలు: బొంబాయి • ఢిల్లీ • కలకత్తా • మద్రాసు • బెంగుళూరు
ద్రాంచీలు:
10-50-28, డాక్టర్ రోడ్, విశాఖపట్టణం-530 003, ఫోను: 5092
5-1-38, ట్యాంక్‌బండ్ రోడ్, సికింద్రాబాద్, ఫోను: 73227

ఆంధ్రజ్యోతి పక్షపత్రిక చదవండి

ఈ దిగువ కేంద్రాలలో విజయఢంకా మ్రోగిస్తున్న చిత్రం

విజయవాడ	....	బస్టీ టాకీస్	చిత్తూరు	....	గురునాథ్ టాకీస్
విజయవాడ	....	కనకదుర్గా టాకీస్	కర్నూలు	....	వెరైటీ
గుంటూరు	....	నాజ్ థియేటర్	కర్నూలు	....	రవి
గుంటూరు	....	అశోక్	కడప	....	రహమ్మతియ
విశాఖపట్టణం	....	సరంగ్ థియేటర్	బళ్ళారి	....	రాధిక (ఎయిర్‌కూల్డ్)
విశాఖపట్టణం	....	దసప్లా చిత్రాలయ	బళ్ళారి	....	మదారస్
రాజమండ్రి	....	న్యూటు టాకీస్	గుంతకల్లు	....	గీతా
రాజమండ్రి	....	కృష్ణా పిక్చర్ ప్యాలెస్	గుంతకల్లు	....	వెంకటేశ్వర
కాకినాడ	....	అసోసియేట్ ఎ. సి.	అనంతపూర్	....	త్రివేణి
కాకినాడ	....	థియేటర్ సర్వీస్ ఎ. సి.			
నెల్లూరు	...	రేడియో			
ఏలూరు	....	శ్రీ గోపాల కృష్ణా టాకీస్			
ఏలూరు	....	విశ్వశాంతి థియేటర్			
భీమవరం	....	వెంకట్రామా			
విజయనగరం	....	మినర్వా టాకీస్			
మచిలీపట్టణం	....	రాధికా థియేటర్			
గుడివాడ	....	శ్రీ గంగా మహల్			
తెనాలి	....	స్వరాజ్య టాకీస్			
శ్రీకాకుళం	....	శ్రీ రామకృష్ణా థియేటర్			
అనకాపల్లి	....	సత్యనారాయణ పిక్చర్ ప్యాలెస్			
అమలాపురం	....	వెంకటేశ్వర టాకీస్ థియేటర్			
తణుకు	....	వెంకటేశ్వర టాకీస్			
రాజమండ్రి	....	విజయా టాకీస్			
ఒంగోలు	....	రత్నా మహల్			
చీరాల	....	శాంతి			
చీరాల	....	నాజ్			
పాలకొల్లు	....	నీరజా మహల్			
★	☆	★			
హైదరాబాద్	....	బసంత్			
హైదరాబాద్	....	కమల్			
హైదరాబాద్	....	మీరా			
బాలాసగర్	....	శోభనా			
సికింద్రాబాద్	....	చిత్రాంజలి			
పరంగల్	....	దుర్గా			
ఖమ్మం	....	సుందర్			
మిర్యాలగూడ	....	వెంకటేశ్వర			
★	☆	★			
తిరుపతి	....	వి. ఎం. మహల్			